## భారత్ వస్తున్న నౌకపై హోర్ముజ్ జలసంధి వద్ద దాడి.. ముగ్గురు అదృశ్యం

ఢిల్లీ: హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న థాయ్ జెండా కలిగిన కార్గో నౌక గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వస్తుండగా దాడి జరిగింది. ఈ కార్గో నౌక యూఏఈలోని పోర్టు నుంచి బయలుదేరి హోర్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు ఈ దాడి జరిగినట్లు రాయల్ థాయ్ నేవీ వెల్లడించింది. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది కనిపించకుండా పోయారు. మయూరీ నారీ అనే ఆ థాయ్ నౌక ఇరాన్‌కు సమీపంలో ప్రయాణిస్తున్న సమయంలో ఆ నౌక వెనుక భాగం నుండి దాడికి గురైందని రాయల్ థాయ్ నేవీ తెలిపింది. ఈ నౌక యూఏఈలోని ఖలీఫా పోర్ట్ నుంచి కాండ్లా పోర్టుకు బయలుదేరిందని, హోర్ముజ్ వద్ద దాడికి గురి కావడంతో నౌక నుంచి దట్టమైన పొగలు వచ్చాయని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేసింది. ఈ దాడికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు రాయల్ థాయ్ నేవీ పేర్కొంది. దాడి జరిగిన సమయంలో నౌకలో 23 మంది సిబ్బంది ఉన్నారని, 20 మంది నావికులను ఒమన్ నౌకాదళం రక్షించినట్లు తెలిపింది. గల్లంతైన ముగ్గురి ఆచూకీని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దాడి ఇరాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు.. కేంద్రం కీలక ప్రకటన

ఢిల్లీ: ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం ఇంధన సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలకు ఉపక్రమించింది. దేశీయ అవసరాల కోసం రెండు భారీ ద్రవరూప సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ) కార్గోలు భారత్‌కు బయలుదేరినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు, ప్రభుత్వం అత్యవసర సేవల చట్టాన్ని ప్రయోగించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం ముడిచమురు సరఫరాకు ఎలాంటి ఢోకా లేదు. గతంలో హోర్ముజ్ జలసంధి మార్గం నుంచి 55 శాతం దిగుమతులు జరిగేవి. ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 75 శాతం దిగుమతులు చేసుకుంటున్నాం. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వేర్వేరు దేశాల నుంచి ముడిచమురును సమీకరిస్తున్నాయి" అని ఆమె వివరించారు. మధ్యప్రాచ్య సంక్షోభంతో ప్రజలు ఆందోళన చెంది ఎల్పీజీ సిలిండర్లను ముందుగానే బుక్ చేసుకుంటున్నారని, అయితే ఆ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సాధారణంగా 2.5 రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అవుతోందని, ఎలాంటి కొరత లేదని భరోసా ఇచ్చారు. ఇరాన్ దాడుల కారణంగా ఖతార్ గ్యాస్ ఉత్పత్తిని నిలిపివేయడంతో సరఫరాపై ఆందోళనలు మొదలయ్యాయి. భారత్‌కు అతిపెద్ద ఎల్ఎన్‌జీ సరఫరాదారు ఖతార్ కావడం గమనార్హం. ఈ పరిణామాలతో సరఫరాదారులు 'ఫోర్స్ మేజర్' నిబంధనలను అమలు చేయడంతో సుమారు 47.4 ఎంఎంఎస్‌సీఎండీ గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశ మొత్తం గ్యాస్ వినియోగం రోజుకు 189 ఎంఎంఎస్‌సీఎండీ కాగా, ఇందులో 97.5 ఎంఎంఎస్‌సీఎండీ దేశీయంగా ఉత్పత్తి అవుతోంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 25 శాతం పెరిగిందని, రిఫైనరీలు 100 శాతానికి పైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయని సుజాత శర్మ తెలిపారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సైతం మంగళవారం మాట్లాడుతూ, వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యవసర సేవల చట్టం కింద, ఇళ్లలో వినియోగించే పైప్డ్ గ్యాస్ , రవాణాకు వాడే సీఎన్‌జీ , ఎల్పీజీ ఉత్పత్తికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటిని "ప్రయారిటీ సెక్టార్-1"గా వర్గీకరించి, ఎట్టిపరిస్థితుల్లోనూ సరఫరా కొనసాగించాలని స్పష్టం చేసింది. ఇంధన భద్రతకు సంబంధించి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్రం పేర్కొంది.

## అమెరికా మిత్ర దేశాల్లోని టెక్ స్థావరాలను లక్ష్యంగా చేసుకోనున్న ఇరాన్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో సంబంధం ఉన్న అమెరికా టెక్ కంపెనీల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై దాడి కోసం ఈ సంస్థల సాంకేతికతను ఉపయోగిస్తున్నందున వీటిని లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్జీసీ అనుబంధ వార్తా సంస్థ తస్నిం న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ప్రముఖ సెర్చింజన్ సంస్థ గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్విడియా, ఒరాకిల్, పాలంటీర్ వంటి టెక్ సంస్థలు, గల్ఫ్ దేశాల్లో క్లౌడ్ ఆధారిత సేవలు అందిస్తున్న కొన్ని కార్యాలయాలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు సంబంధించిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొంది. ఇందుకోసం శత్రువులు తమకు స్వేచ్ఛ కల్పించారని అన్నారు. ఆయా ప్రదేశాలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రజలు ఉండవద్దని ఇరాన్ హెచ్చరించింది.

## ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు

అమరావతి: మన ప్రభుత్వం పనిచేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు, పూలతో రహదారులు అత్యంత రమణీయంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లో కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. డేటా డ్రైవెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలని అన్నారు. డిజిటల్ లిటరసీని పెంచాలని ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకుందామని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు అనుగుణంగానే కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులన్నీ వచ్చే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్‌మిట్టల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై చర్చ జరగాలని చంద్రబాబునాయుడు అన్నారు. పీ4 కూడా ఒక గేమ్ ఛేంజర్ అని, కానీ రావడానికి కొంత సమయం పడుతుందని అన్నారు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి రూ.55 లక్షల తలసరి ఆదాయం మన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం పని చేసేది మిలియనీర్లు లేదా బిలియనీర్ల కోసం కాదని పేదల అభ్యున్నతి కోసమని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్‌తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. కొన్ని ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటే, గుడ్లు, అరటి పండు లాంటి ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు.

## గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

హైదరాబాద్: గల్ఫ్ దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారడమే కాకుండా, అక్కడున్న భారతీయులు, తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యుద్ధ క్షేత్రంలో నిరపరాధులైన చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ అశాంతి త్వరగా ముగిసి అంతటా శాంతి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జీవనోపాధి పొందుతున్న భారతీయులు, అందునా తెలంగాణ వాసులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. కేవలం అంతర్జాతీయ పరిస్థితులే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు. ముస్లిం సమాజానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు అందాల్సిన నెలసరి భత్యాలను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొడుతోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం పేదలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కాంగ్రెస్ దానిని రూ. 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య అని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

## మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ వంటి బ్రాండింగ్ డ్వాక్రా ఉత్పత్తులకు అవసరం

అమరావతి: మన దేశంలో మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో డ్వాక్రా ఉత్పత్తులకు అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లాల కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేశామని అన్నారు. దీని కోసం లోగోను సిద్ధంచేశామని అన్నారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఉత్పత్తులకు మార్కెటింగ్ జరగాలని అన్నారు. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోందని గుర్తు చేశారు. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉందని అన్నారు. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని ఆయన అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయని తెలిపారు. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అన్నారు. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుందని అన్నారు. గ్లోబల్ మార్కెట్టుకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలని అన్నారు. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలని అన్నారు. 28 జిల్లాలు, 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలని సూచించారు. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకమని అన్నారు.

## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి



తెలుగులో ప్రమాణం చేసి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈయన తెలంగాణకు నాల్గవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి.శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శుక్లాకు ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున ఉభయ సభలను ఉద్దేశించి కొత్త గవర్నర్ ప్రసంగించనున్నారు. గతవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శుక్లాను తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివ్ ప్రతాప్ శుక్లా, విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అనంతరం 2016లో రాజ్యసభకు ఎన్నికై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా కూడా సేవలు అందించారు. 2023 ఫిబ్రవరిలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు

మొదటి పేజీ తరువాయి

పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయని జగన్ ఆరోపించారు. కాగ్ నివేదికను ఉదహరిస్తూ.. ప్రభుత్వం చూపిస్తున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని విమర్శించారు. "మేము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే చంద్రబాబు రెండేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారు" అని జగన్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో కోవిడ్ కష్టాల్లో కూడా ఎన్బీసీ (నెట్ బారోయింగ్ సీలింగ్ ) పరిమితిని దాటలేదని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే నెట్ బారోయింగ్ సీలింగ్ దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 3.31 లక్షల కోట్ల అప్పులు దాటేసిందని, జీఎస్డీపీ లో అప్పుల శాతం 5.089కి పెరిగిందని గణాంకాలు వివరించారు.

## పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు.

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### స్వదేశీ రక్షణ తయారీకి సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ ఊతం: మంత్రి నారాయణ

నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే మొదటి కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్టు భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుందని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు సముద్ర సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని తెలిపారు. తీర ప్రాంత పర్యవేక్షణ, భద్రత, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెకు తీసుకురావటంలో కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.

## గురివింద కేటీఆర్..నీ నలుపు చూసుకో: ఆది శ్రీనివాస్

'అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పుపై పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న గురివింద కేటీఆర్.. పదేళ్ల పాలనలో నీ కింద ఉన్న నలుపును ఒకసారి చూసుకో' అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హితవు పలికారు. ప్రజాస్వామిక విలువలు అన్న పదాన్ని ఉచ్చరించే అర్హతే కేసీఆర్ కుటుంబానికి లేదన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలను రాజ్‌భవన్ సాక్షిగా ఖూనీ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మంత్రిపదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ఆది శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో నిలదీశారు. కాగా రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు మొదలు పెట్టిందే కేసీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. "కడియం ఆడా.. మగా అంటున్న కేటీఆర్.. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎ?సలో చేర్చుకుని మంత్రులనూ చేసిన ఆయన ఏమవుతాడు?" అని ప్రశ్నించారు.

## గ్రామీణాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని, స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలని ఈ క్రమంలో ఏజెన్సీలకు ఐటీడీఏల నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని వారిని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీసీఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, మహిళా, శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, దివ్య దేవరాజ్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కోట్లాది ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖలు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలు పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఈ శాఖలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి విక్రమార్క, సీతక్కల ఆధ్వర్యంలో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరై బడ్జెట్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాల నిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయనున్నామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సేవలు అందేలా అవసరమైన నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న అంశాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యంగా చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాల అమలుకు గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే మరింత ఎక్కువ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అనుబంధంగా కొత్త అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. చిన్నారుల విద్య, పోషణ, సంరక్షణ ఒకే వేదికపై అందేలా ఈ కేంద్రాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉండేలా రాష్ట్రం నుంచి అవసరమైన నిధులు కేటాయించి పథకం అమలు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా ఆయా శాఖలకు బడ్జెట్ కేటాంపులుంటాయని మంత్రులు తెలిపారు. సుదీర్ఘంగా చర్చించారు. ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమయింది.

అఖండ భూమి

శుక్రవారం 13 - 03 - 2026

# బాల్య వివాహాలను అరికట్టాలి

ఆడపిల్లను రక్షించండి. ఆడపిల్లలను చదివించండి



**పిట్టలవాని పాలెం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** బాలికల విద్యతో పాటు బాల్య వివాహాల నివారణకు అవసరమైన కార్యకలాపాలను నెలవారీ క్యాలెండర్గా నిర్వహిస్తున్నారు. బాల్య వివాహాల నివారణకు గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలో బాల్య వివాహాల నిషేధ పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది బాల్య వివాహాల నివారణకు సంబంధించి వివిధ శాఖల అధికారులుసిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చింది. యుక్త వయసులో ఉన్న బాలికల తల్లిదండ్రులకు బాల్య వివాహాలు వల్ల ఉత్పన్నమయ్యే చెడు ప్రభావాలపై అవగాహన సమావేశాల్ని నిర్వహిస్తున్నారు ఈ పథకం కింద ఆడ పిల్లలకు విద్యనందించడం లింగ వివక్షను నివారించడం ఆడ పిల్లల రక్షణ సంరక్షణ బాల్య వివాహాల నివారణ కార్యకలాపాలను జిల్లాల వారీగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వనలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నూతన యస్ఐను కలిసిన వైఎస్సార్సీపీ నాయకులు




**పుల్లల చెరువు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు పోలీస్ స్టేషన్కు ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఎస్ఐ సాంబశివరావును స్థానిక మండల వైఎస్సార్సీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి బాధ్యతలు స్వీకరించినందుకు పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు ,చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి , నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి , మల్లపాలెం సర్పంచ్ రమణారెడ్డి ,ఐటీవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు తంగిరాల నాసరరెడ్డి , శరణ్ రెడ్డి ,యల్లరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లల చెరువు మండల పరిధిలో ట్రాఫిక్, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాల పైన, జూదాల పైన, మాదకద్రవ్యాల పైన ఉక్కు పాదం మోపి ప్రజలలో మరింత పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

# పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన

నాతవరం మండల బిజెపి అధ్యక్షులు

సబి కుమారస్వామి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల జిల్లెడు పూడి గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాతవరం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సబి కుమారస్వామి హాజరై విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు మరియు తదితర సామాగ్రి తో పాటు భగవద్గీత పుస్తకాలను అందజేశారు ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు మరింత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు నేటి సమాజంలో యువత వయసు రీత్యా తప్పుడు మార్గాల్లో వెళ్లే ప్రమాదం ఉందని ప్రలోభాలకు లోను కాకుండా మోసాలు పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు ఎన్ని చదువులు చదివినా రేపు ఎంతటి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడిన మన సనాతన ధర్మం కోసం ప్రతి ఒక్కరూ తమవంతు సమయాన్ని కేటాయించి ధర్మరక్షణకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు చదువుతో పాటు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే నిజమైన విద్యాని కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాగ్యరెడ్డి నాగేశ్వరరావు కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పెద్దలు మహిళలు యువత యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాతవరంలో కొత్త అమావాస్యకు ముస్తాబవుతున్న

శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయం అంగరంగ వైభవముగా ముస్తాబ్ అవుతుంది ఈ దేవాలయం గ్రామంలో పూర్వం నుండి వెలసి అమ్మవారికి మాన్యంతోపాటు అభివృద్ధి కమిటీ కూడా పూర్వం నుండి కలదు అమ్మవారికి పండగ ముందు గరగ లు సంబరంతో ప్రతిరోజు పురవీధులలో తిరుగుతూ కొత్త అమావాస్య రోజున అమ్మవారికి జాతర మహోత్సవాలు నిర్వహిస్తూ ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా చేయుటకు రంగులు విద్యుత్ కాంతులతో తయారవుతున్నది గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహాయ సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు

# నల్లగొండ లో ఘనంగా వైసిపి పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎంపీపీ బడుగు రమేష్ బాబు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పోరాటమే పునాదిగా.. ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయంగా రాజన్న ఆశయ సాధనలో వైసిపి పార్టీనీ మరింత బలోపేతం చేస్తామని ఇదే మా శభదం అంటూ వైసిపి నాయకులు కార్యకర్తలు నినదించారు. కొయ్యూరు మండలం నల్లగొండలో ఉన్న వై ఎస్ ఆర్ విగ్రహానికి వైసిపి పార్టీ సీనియర్ నేత మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు బిడిజాన అప్పారావు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, నుకాలమ్మ పార్టీ మాజీ అధ్యక్షులు జల్లి బాబులు మాజీ ఏఎంసి ఛైర్పర్సన్ రాజులమ్మ తదితరుల ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ రాజాన్న ఆశయ సాధనలో ఎన్ని అడంకులేదురైనా వెనుకడుగు వేయకుండా ప్రజల నమ్మకంతో ఎదిగిన పార్టీ వై ఎస్ఆర్ సిపి అని ఇందుకోసం నితరంతరం ప్రజలపక్షాన నిలుస్తూ, వారి కష్టాల్లో తోడుగా ఉంటూ సాగిస్తున్న ఈ ప్రస్థానాన్ని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకువెళతానని ఇక్కడ పాల్గొన్న వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ 16 వ వసంతంలోకిఅడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రెగతి ముసిలీనాయుడు, జి మహేష్, గోవర్ధన్ గిరి, రాష్ట్ర ఐ టి కార్యదర్శి నీలపు సూరిబాబు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు బండి సుధాకర్, పెట్ల గాంధీ, సర్పంచ్ లు వెంకటరమణ, రాజకుమారి, అచ్యుత్, మహిళలు, పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో నిందితులను అరెస్టు చేసిన... కర్నూలు రెండో పట్టణ పోలీసులు...!!

పగిడ్యాల,పుల్యాల.నాగిరెడ్డితో పాటు మరో ఇద్దరిని కర్నూలు రెండో పట్టణ పోలీసులు అరెస్టు...!!




**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంకు చెందిన గుత్తేదారు కె.వెంకటస్వామిని ఈనెల10 తేదీన పగిడ్యాల,పుల్యాల.నాగి రెడ్డి,తన అనుచరులతో కలిసి కర్నూలులో కిడ్నాప్ చేసి బెదిరించి దస్తావేజులపై సంతకాలు చేయించుకున్నారు. బాధితుడి పిర్యాదు మేరకు పగిడ్యాల,పుల్యాల.నాగి రెడ్డితో పాటు మరో ఆరుగురి పై కర్నూలు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పగిడ్యాల,పుల్యాల.నాగిరెడ్డితో పాటు మోక్షేశ్వరరెడ్డి,రాఘవరెడ్డి,మద్దిలేటిరెడ్డి,రాజు,కారు డ్రైవర్ను నిందితులుగా గుర్తించారు. పగిడ్యాల, పుల్యాల.నాగిరెడ్డి,గంగిరెడ్డి,మద్దిలేటిరెడ్డి,రామిరెడ్డిగారి రాఘవరెడ్డిలను బుధవారం అరెస్టు చేసి వారి నుంచి దస్తావేజు పత్రాలు,ప్రామిసరీ నోట్లు,కారును స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు రెండో పట్టణ సీ.ఐ నాగరాజరావు తెలిపారు.

# గిరిజన సంక్షేమ శాఖ ద్వారా సచివాలయ సిబ్బందికి నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**పుల్లల చెరువు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు ఎంపీడీవో ఆఫీస్ లో పరిషత్ సంక్షేమ శాఖ ట్రైకార్ మేనేజంగ్ డైరెక్టర్ గౌరవనీయులు సి.ఎ.మణికుమార్ ఆదేశాల మేరకు, పి.యం.యు సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్ కుమార్ సూచనల ద్వారా, మరియదాసు, పుల్లల చెరువు, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి వారి సమక్షంలో ప్రాజెక్ట్ మానీటరింగ్ యూనిట్ ఐ.టి.డి.ఎ శ్రీశైలం వారు పుల్లల చెరువు చెంచు గిరిజన గ్రామాల సంబధిత (పుల్లల చెరువు -1, 2, శతకోడు, ముటుకుల, ఐ.టి. వరం -1, తెల్లగట్ల, ఎంద్రపల్లి, కొమరోలు, నరజముల తండా) మొదలగు 9 సచివాలయాల సిబ్బంది అయిన డిజిటల్ అసిట్టంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ మొదలగున వారికీ క్షేత్ర స్థాయిలో చెంచు గిరిజనులకు అందిస్తున్న సేవలలో ముఖ్యంగా సచివాలయం నుండి అందించే ఆవశ్యక పత్రాలు మరియు సంక్షేమ పథకాల విషయం లో వారికి గల అనేక సందేహాలను మరియు కొత్త విషయాలను ఈ ట్రైనింగ్ ద్వారా వివరించారు. చెంచు గిరిజనుల విషయంలో వారికీ కావలసిన సపోర్టెడ్ డాక్యుమెంట్స్, ముఖ్యం గా ఆధార్, బర్త్, డెత్ సర్టిఫికెట్, రైస్ కార్డు, అన్నదాత సుఖీభవా, వ్యవసాయ భూముల మ్యూటేషన్ ప్రక్రియ వంటి సేవలలో నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ రిఫ్రెషమెంట్ ట్రైనింగ్ కార్యక్రమ్మన్ని ఏర్పాటు చేసి వారికీ క్షేత్ర స్థాయిలో గల అనేక సందేహాలను నివృత్తి చేసి సచివాలయ సేవల రిజెక్షన్స్ తగ్గించే సలహాలను సూచనలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిసోర్స్ పర్సన్ గా అర్. రామ గోపాల్ పాడేరు ఐ.టి.డి.ఎ. నుండి ఈ కార్యక్రమానికి హాజరైయి సచివాయాల సిబ్బందికి





ఆధార్ కార్డులో గల అప్డేట్ లను, రైస్ కార్డులో లోని అప్డేటెలను, అన్నదాత సుఖీభవ పథకం లో గల రిజెక్షన్స్ గల కారణాలను వాటిని ఇంక్లూషన్స్ గా మార్చే విధానాలను తెలియజేసారు అదే విధంగా రెవెన్యూ అటవీ వ్యవసాయ భూమి వారసత్వ విభజన, వాటిని వారి కుటుంబ సభ్యుల కు సంక్రమించే విధానం వాటికీ కావలసిన సపోర్టెడ్ డాక్యుమెంట్స్ మరియు విధానం అందులో గల అనేక సందేహాలను సచివాలయం సిబ్బందికి వివరించారు. లేటు బర్త్ లేట్ డెత్ సర్టిఫికెట్ పొందే విధానం అందుకు కావలసిన సపోర్టెడ్ డొక్యుమెంట్స్, ఒకవేళ రిజెక్షన్ అయితే చేయవలసిన విధానం గురించి అర్ధవంతంగా వివరించారు. బ్యాంక్ అకౌంట్ యన్.పి.సి.ఐ సంబధిత విషయాలు, సంక్షేమ పథకాల విషయం లో బెనెఫిషరీలకు నగదు జమ అవడంలో గల సమస్యలను, వాటి పరిష్కార విధానాలను వివరించారు. తల్లికి వందనం పథకం లో గల గిరిజన జనాభా పరంగా గల అనేక సమస్యలను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి.య.యు ఏ.పి.ఐ.ఓ మధుసూదనరావు, షేక్ కమురుద్దీన్, షేక్ మహబూబ్ బాషా మరియు యర్రగొండపాలెం, పుల్లల చెరువు మండలాలలో చెంచులకోసం పనిచేస్తున్న అసిస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ వివిధ స్థాయిల సిబ్బంది పాల్గొని వారు పనిచేస్తున్న చెంచు గుండెల వారీగా అక్కడి స్థితిగతులను వివరించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ట్రైనింగ్ యొక్క ఫీడ్ బ్యాక్ ని హాజరైన సిబ్బంది నుండి సేకరించి తధనుగుణంగా ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించ్చారు. సచివాలయ సిబ్బందికి ట్రైనింగ్ మెటీరియల్ ని అందజేసిన పి.యం.యు సిబ్బంది వారి కాంటాక్ట్ నెంబర్ లను సిబ్బందికి అందించి క్షేత్ర స్థాయిలో ఏదైన సహాయ సహకారరాలు కావాలంటే సంప్రదించవచ్చు అని తెలియజేసారు. చివరిగా యం.పి.డి.ఓ. మరియాదాసు ఈ కార్యక్రమాన్ని ముగిస్తూ చెంచుసంక్షేమ కార్యక్రమాల ప్రణాళిక లో భాగంగా భవిష్యత్ కార్యక్రమాలను ఐ.టి.డి.ఏ తో సమన్వయం చేసి చెంచులకు మరింత ప్రయోజనం చేకూరేలా సేవలు అందించాలని సచివాలయం సిబ్బందికి సూచించి వారి వారి పరిధిలోని సేవలను త్వరితగతిన అందించి చెంచుల ఆర్ధిక సామజిక అభివృద్ధికి దోహద పడవలసిందిగా ఆదేశించారు.

# అంబేడ్కర్ భవనం,50 అడుగుల విగ్రహం, లైబ్రరీ నిర్మిస్తా:- శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట హెడ్ క్వార్టర్ పోలవరం కాలువ వద్ద అంబేడ్కర్ భవనం 50 అడుగుల విగ్రహం డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తానని స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు బుధవారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ కులస్తులతో సమావేశం ఏర్పాటు చేసినారు అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ భవనం కోసం మీరు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారు కానీ జగ్గంపేట నియోజకవర్గం లో అంబేడ్కర్ గారి భవనం ఏర్పాటు చేయడం నా బాధ్యత నేను తప్పనిసరిగా భవనంతో పాటుగా 50 అడుగుల అంబేద్కర్ గారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నానని ఈ సమావేశంలో చెప్పినారు వాటితో పాటుగా జ్యోతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ గారి పేరు మీదుగా ఒక డిజిటల్ లైబ్రరీని కూడా ఏర్పాటు చేస్తానని ఆ లైబ్రరీ ద్వారా ఎంతోమంది విద్యార్థులు విద్యావేత్తలు గా తయారవుతారని దానివలన సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని అంబేడ్కర్ గారు అంటే నాకు చాలా ఇష్టమని ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామంటే కారణం ఆయన కల్పించిన రాజ్యాంగమేనని అంబేద్కర్ గారి భవనం 50 అడుగుల విగ్రహం డిజిటల్ లైబ్రరీ త్వరగా నిర్మిస్తానని ఎస్సీ నాయకులు సమక్షంలో బహిరంగంగా తెలియజేసినారు .ఈ కార్యక్రమం లో అంబేడ్కర్ భవనం పోరాట కమిటీ నాయకులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ పులి ప్రసాద్ దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు మురారి రవికుమార్ బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు లేబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ సాదే నరేంద్రబాబు పాల్గొని అంబేడ్కర్ గారి భవనం గత 20 సంవత్సరాల నుండి ఏ విధంగా అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అహర్నిశలు పోరాటం చేసారో వారి గురించి స్థానిక శాసనసభ్యు లు వివరించినారు ఈ సమావేశంలో టీడీపీ ఎస్సీ నాయకులు గుడాల రాంబాబు, అధ్యక్షత వహించి నారు మాజీ ఎంపిపి దారా ఏసురత్నం, జగ్గంపేట మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, గొల్లపల్లి చక్రధర్ మరియునాలుగు మండలాల దళిత గళం టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అధిక సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

పేదలకు నూతన వస్త్రాలు అందజేత.

**ఆలమూరు,మార్చి 12(అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఆలమూరులోని స్థానిక బస్ స్టాండ్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మండల కన్వీనర్, చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం నిర్వహించిన ఈవేడుకలకు పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, యనమదల నాగేశ్వరరావు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవానీ,నెక్కంటి వెంకట్రాయుడు, నామాల శ్రీనివాస్, చల్లా వెంకట సుబ్రహ్మణ్యం, నల్లి రాజు, కొడమంచిలి హరీష్ కుమార్, సర్పంచ్ నేలపూడి లావణ్య, ఉప సర్పంచ్ చల్లా సీతా మహాలక్ష్మిభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలో





కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడి ఎన్నికలు హామీలు అమలు జరిగేలా చూడాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. అలాగే 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికొకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు సమకూర్చిన నూతన వస్త్రాలను ఈసందర్భంగా పార్టీ శ్రేణులు పేదలకు అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి అందరూ ర్యాలీగా వెళ్లి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మోటుపల్లి వెంకన్న, పాలంగి ఉమాదేవి, చల్లా నానాజీ, చల్లా భూషణం,నాయుడు ప్రసాద్,పెంటపాటి వెంకట్రావు, తోరాటి గోవిందు, గుత్తుల శ్రీనివాస్, నాతి కుమార్ రాజా,కోలా నాని, పిల్లి ధనరాజు, గుత్తుల జయరాజు, గోపు నాగు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్లూరు అంబేద్కర్ యూత్ ఫ్యాడ్లు పెన్నులు అందజేత





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని అల్లూరు మంతెన సత్యనారాయణ రాజు జిల్లా పరిషత్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు అల్లూరు అంబేద్కర్ యూత్ సహాయ సహకారంతో 5000 రూపాయలు విలువ కలిగిన పరీక్ష ఫ్యాడ్లు పెన్నులు అందజేశారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరిట విద్యార్థులకు సేవలందిస్తున్న సందర్భంగా అల్లూరు అంబేద్కర్ యూత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెజ్జం పద్మారావు పాఠశాల చైర్మన్ నత్తల రాజేష్ అంబేద్కర్ యూత్ సభ్యులు కలిసి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు జామెట్రీ బాక్సులను విద్యార్థి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల్లో ప్రతి ఒక్కరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇటు ఉపాధ్యాయులకు పాఠశాలకు తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని 10వ తరగతి విద్యార్థి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన సభ్యులు నాతల వంశీ కృష్ణ గుండాల సురేష్ గోపి బడుగు విజయ్ కుమార్ జాలాది కృష్ణ చైతన్య నత్తల సూర్య తేజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మహిమకరంగా జరిగిన సేవకుల సదస్సు





**దోర్నాల మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ కొత్తూరు గ్రామంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం ఆధ్వర్యంలో దేవునికి మహిమకరంగా జరిగింది. పాస్టర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు దోర్నాల లూథరన్ చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ కాసిమల్ల రూబెన్ దైవ సందేశం అందిస్తూ దైవజనుడు ప్రేమను కలిగి యేసుక్రీస్తు అడుగుజాడల్లో నడుస్తూ, అప్పగించిన పరిచర్య లో నమ్మకస్తులుగా జీవిస్తూ ఇతరుల క్షేమము కొరకు ప్రార్థన చేయువారిగా ఉండాలని ప్రబోధించడం జరిగింది. దేవుని దాసుడు లివింగ్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ సంఘ కాపరి రెవరెండ్ గుంటి బాబురావు మాట్లాడుతూ సత్యమార్గమును గురించి ఉపదేశమును బోధించుచున్న సేవకులు ముందుగా తమను తాము అనుదినము పరీక్షించుకుంటూ చెడు మార్గములో నడిచేవారిని సన్మార్గంలోనికి నడిపించే వారిగా జీవించాలని తెలియచేయడం జరిగింది. పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్ మరియు ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ చాట్ల గంగయ్య కలిసి కొంతమంది సంఘ కాపరులకు సువార్తికులకు గుర్తింపు కార్డులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చాట్ల ఇర్మియా, యూనియన్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ ,జాయింట్ సెక్రెటరీ బరిగల జాన్ ప్రసాద్ రావు,ట్రెజరర్ రెవరెండ్ ఎలకపాటి రంజిత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దుండి డేవిడ్ రాజ్ , సింగా సురేష్ బాబు చాట్ల రాజు , గౌరవ సలహాదారులు బేతం యోహాన్ , సింగా రత్నాకర్ మరియు 30 మంది సేవకులు పాల్గొనడం జరిగింది.

# పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాల ఏర్పాటు చేయాలి .బిజెపి గోవర్ధన్ నాయుడు

**పత్తికొండ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని పత్తికొండ బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నా యుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో పత్తి కొండ బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణం నరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ము ఖ్య నాయకుల సమావేశంలో గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ పత్తికొండ ప రిసర గ్రామాల విద్యార్థులు సాంకేతిక వి ద్యను అభ్యసించేందుకు దూర ప్రాంతా లకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ము ఖ్యంగా పేద ,మధ్యతరగతి కుటుంబా లకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బం దుల కారణంగా పాలిటెక్నిక్ విద్యను కొనసాగించడంలో కష్టాలు ఎదుర్కొంటు న్నారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వి డిపోయిన తర్వాత 2014 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అప్పటి ప త్తికొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్ద లు.కెఈ కృష్ణమూర్తి ఉప ముఖ్యమంత్రి హోదాలో పత్తికొండకు పాలిటెక్నిక్ కళా శాల ఏర్పాటుకు కృషిచేసి కళాశాలకు అవసరమైన స్థలాన్ని సేకరించే విధంగా ప్రయత్నాలు చేసి ఆదేశాలు తీసుకువ చ్చారు.కానీ తరువాత వచ్చిన ప్రభు త్వం ఎందుకో ఈ పాలిటెక్నిక్ కళాశాల



ఏర్పాటు విషయంలో నాన్చుడి ధోరణి అవలంబిస్తూ అక్కడికే రద్దు చేశారు. ఇటీవల 2026 పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష( పాలిసెట్ )ను పత్తికొండలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించేం దుకు అనుమతి వచ్చిందని ఆదోని ప్ర భుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలీసెట్-2026 కో-ఆర్డినేటర్ డా.సి. చి న్నపరెడ్డి తెలిపారు.ఎంట్రెన్స్ పరీక్షకు ప్ర భుత్వం అనుమతి ఇవ్వడం స్వాగతిం చదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యా ర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పత్తికొండలోనే శాశ్వతంగా ప్రభుత్వ పా లిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయా లని ఈ సందర్భంగా పత్తికొండ ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు గెలి చినప్పుడు ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు,బిజెపి నాయకులు కలిసి విన్నవించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంబాబు కూడా సానుకూలంగా స్పం దించి ఇక్కడి పేద విద్యార్థులను దృష్టి లో ఉంచుకొని,పూర్తి వెనుకబడి ప్రాంత మైన పత్తికొండను విద్యానిలయంగా మార్చేందుకు కృషి చేస్తానని, ఖచ్చితం గా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చే యించి కళాశాల ఏర్పాటును చేపడుతా మని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపా రు.ఈ సమావేశంలో బిజెపి స్టేట్ కౌన్సి లింగ్ మెంబర్స్ పునా మల్లికార్జున, దం డి మల్లికార్జున,బిజెపి జిల్లా అధికార ప్ర తినిధి హోసూరు బ్రహ్మయ్య,బిజెపి ఓ బీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బొగ్గులచా విడి రామాంజనేయులు,బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సిసి రంగ న్న,మండల ప్రధాన కార్యదర్శి మాలేకర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నాడ తారక రామ నగర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్ రికార్డులు లేని 22 వాహనాలు సీజ్

అక్రమ సారా, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా.

**ఆలమూరు,మార్చి 12(అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర డీజీపీ, ఐజీ, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల పరిధిలోని జొన్నాడ గ్రామంలోని తారక రామ నగర్ లో పోలీసు అధికారులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు ఎస్ఐ జి. నరేష్, రావులపాలెం,కొత్తపేట ఎస్ఐలు సురేంద్ర, చంటి బాబు మరియు రావులపాలెం సర్కిల్, కొత్తపేట సర్కిల్ పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ అనేది ఒక ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు, నేరాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు పోలీసులు చేపట్టే ప్రత్యేక తనిఖీ కార్యక్రమం. ఈ ప్రక్రియలో ఆ ప్రాంతంలోని ఇళ్లు, వాహనాలు, వ్యక్తుల వివరాలను పరిశీలిస్తూ చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటారు అని తెలియచేసారు.ఈ నేపథ్యంలో జొన్నాడ తారక రామ నగర్ ప్రాంతంలో తెల్లవారుజామున 4 గంటలకు మొదలైన కార్యక్రమంలో పోలీసులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అక్రమ సారా తయారీ, గంజాయి విక్రయం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని సుమారు 22 వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.సీజ్ చేసిన వాహనాలకు సరైన



ఆధారాలు చూపిస్తే తిరిగి ఇస్తామని తెలిపారు.ఆయా ప్రాంతంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# " రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా లెక్కల ధరణ్ కుమార్ , కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాలకు కొట్టం హరి ప్రసాద్ , మంకముతక మంజునాథ్ లను నియమించారు

**మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ లో మూడవ ప్రత్యమ్నాయ శక్తిగా " రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ " పార్టీ బలోపేతం అవుతుందని , 2029 ఎన్నికల్లో చట్ట సభలకు కొత్తవారిని పంపంచటమే లక్ష్యంగా ఏపి లో గల 175 అసెంబ్లీ స్థానాలకు కో - ఆర్థినేటర్ల ను , 25 పార్లమెంట్ నియోజకవర్గాకు కన్వీనర్లను , 28 కొత్త జిల్లాలకు అధ్యక్ష , కార్యదర్శులను నియమించటమే లక్ష్యాగా అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని ఆ పార్టి ఏపి రాష్ట్ర శాఖ కో - ఆర్డినేటర్ పంగులూరి బుచ్చిబాబు , ఆర్గనైజింగ్ సెక్రిటరి డా. కొమ్మోజు రమేష్ లు సంయుక్తంగా తెలిపారు . ఈ మేరకు సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా లెక్కల ధరణి కుమార్ , కదిరి , పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు కో - ఆర్డినేటర్ల గా కొట్టం హరిప్రసాద్ , మంకముతక మంజునాథ లను పంగులూరి బుచ్చిబాబు , కొమ్మోజు రమేష్ ల సిఫార్సు మేరకు మేడా శ్రీనివాస్ చేతుల మీదుగా అధికారిక పత్రాలను జారి చేసారు . కదిరి బస్ స్టాండ్ సెంటర్ లో గల హోటల్ అత్తార్ రెసిడెన్సీ లో పార్టి సెక్యులర్స్



తో జరిగిన అంతర్గత సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మానవ హక్కులు రోజు రోజుకు నిర్వీర్యం అయిపోతున్నాయని, మానవతా విలువలు అడుగంటి పోతున్నాయని, రాష్ట్ర సంపద ఇతర రాష్ట్ర రాజకీయ ప్రయోజనాలకు , అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థల ఆర్థిక స్వలాబాల కోసం దోచుకు పోతున్నారని , అపార ఖనిజ సంపద గల ఆంధ్ర రాష్ట్రం నానాటికి పేదరికంతో మగ్గిపోతుందని , మన రాష్ట్ర సంపదను మన బిడ్డల అభ్యున్నతికి, భవిష్యత్ కు పయోగించే విధంగా , పేదరికం లేని సమాజాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజల సొంతం చేద్దామని, అందుకు ప్రజా చైతన్యం తో బాటుగా చైతన్యం తో కూడిన ఉద్యమం తప్పదనిఎ మేడా శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నియమితులైన లెక్కల ధరణి కుమార్ , కొట్టం హరి ప్రసాద్ , మంకముతక మంజునాథ లు మాట్లాడుతూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీని ఒక తిరుగులేని శక్తిగా బలోపేతం చేయటానికి కృషి చేస్తామని , అధినేత మేడా శ్రీనివాస్ ఆశయ సాధన తోనే ఆంధ్రప్రదేశ్ కు అద్భుతమైన భవిష్యత్ , భద్రత ఉంటందని వారు తెలిపారు .. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ వంకర మురళి నాయుడు , ధర్మవరపు శ్రీనివాసరావు, ఎస్ కె హాసన్ వలి తదితరులు పాల్గొనియున్నారు .పంగులూరి బుచ్చిబాబు కో - ఆర్డినేటర్ , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ .ఆంధ్రప్రదేశ్ శాఖ ..

# అడవుల్లో నిప్పు... మానవాళి మనుగడకే ముప్పు.

మద్దిగరువు సంతలో అటవీశాఖ అవగాహన.




**జి.మాడుగుల మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాలు ప్రకృతి సమతుల్యానికి మాత్రమే కాకుండా మానవాళి మనుగడకే ముప్పుగా మారుతున్నాయని అటవీశాఖ సెక్షన్ అధికారిణి ఎస్. సుజనశ్రీ తెలిపారు. జి.మాడుగుల మండలంలోని మద్దిగరువు వారపు సంతలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వేసవి కాలంలో నిర్లక్ష్యంగా వెలిగించిన మంటలు, పొగ త్రాగి పడేసిన సిగరెట్ ముక్కలు, పొలాల అవశేషాలను కాల్చడం వంటి కారణాలతో అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. దీంతో అడవిలోని వృక్ష సంపద, వన్యప్రాణులు నాశనం అవుతాయని, పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. అడవుల్లోకి వెళ్లే సమయంలో మంటలు వేయకూడదని, ఎండిన గడ్డి లేదా ఆకులను కాల్చకూడదని, అగ్ని ప్రమాదం గమనించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామస్తులు, గిరిజనులు అడవులను సంరక్షించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ బీట్ అధికారులు నీలకంఠం, రుక్మిణీ, అనూష, సుధాకర్, శేఖర్ బాబు, సిబ్బంది, గ్రామస్తులు, సంతకు వచ్చిన వ్యాపారులు మరియు జి.మాడుగుల, పెదబయలు మండల ప్రజలు పాల్గొన్నారు.

# తుగ్గలిలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం. వైఎస్ ఆర్ ఆశయాలే మా లక్ష్యం. ఎం శ్రీనివాసరెడ్డి

**తుగ్గలి మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలిలో వైఎస్ఆర్సిపి పార్టీ 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు,



శ్రీనివాసరెడ్డి, జిట్టా నగేష్, ఎర్రగుడి రామచంద్రారెడ్డి తదితర నాయకులు, మండలంలోని పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చడానికే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కొనియాడారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాలు అయినప్పటికీ కొత్త పింఛన్లు మంజూరు చేయలేకపోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్, గోపాల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,రాతన మోహన్ రెడ్డి,హనుమంతు,మాజీ సర్పంచ్ పురుషోత్తం,దేవరాజు,సత్యనారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎల్‌పురంలో ఘనంగా వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

-ప్రజలకు మేలు చేసే పార్టీ వైయస్సార్ కాంగ్రెస్- వైసీపీ నాయకులు

**గొలుగొండ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత సారథ్యంలో, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిటికెల వివేకానంద నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు. పార్టీ



బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు చింతల బుల్లి ప్రసాద్, వార్డు మెంబర్ మరియు మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సుర్ల అవినాష్ నాయుడు, సోషల్ మీడియా అధ్యక్షుడు వనిమన అయ్యప్ప స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేష్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చింతల మనోజ్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి కర్రి ప్రకాష్ రావు, గ్రామ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు కాళ్ల లక్ష్మణ్, కాళ్ల సత్తిబాబు, కోలంకి కొండబాబు, మండల సోషల్ మీడియా కమిటీ సభ్యుడు కిరణ్, గ్రామ సోషల్ మీడియా కార్యదర్శి వీర గణేష్ తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశయాల కోసమే పుట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**మాచవరం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజల ఆశయాల కోసమే పుట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని మండల వైసీపీ కన్వీనర్ మద్దు ప్రసాద్ అన్నారు. గురువారం వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల



కేంద్రమైన మాచవరం బస్టాండ్ సెంటర్లో ఈ వేడుకలు వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ముందుగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. మాచవరం సర్పంచ్ రాగిడి నరేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఎన్నో సేవలందించారని తండ్రి బాటలోనే ప్రజాసేవ చేసేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయ్యి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం ఖాయమని ఆయన అన్నారు అనంతరం భారీ కేకును ఏర్పాటు చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు బస్టాండ్ సెంటర్లో పేదలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంబటి కోటయ్య కావాటి కిషోర్ తురకపాలెం సర్పంచ్ షేక్ అల్లా బక్షు ఎంపీటీసీలు సిహెచ్ గురవయ్య రామాంజనేయులు చెవుల కాంతారావు రాజు పలు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# మహిళా శక్తి దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యం.!!

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి.



**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** మహిళలు సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని,మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.గురువారం న్యూ ఢిల్లీలోని సౌత్ అవెన్యూలో ఉన్న జైపూర్ లోక్‌సభ సభ్యురాలు మంజుశర్మ నివాసంలో నిర్వహించిన రాష్ట్ర సేవికా సమితి మహిళాశాఖ కార్యక్రమంలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సేవికా సమితి మహిళలతో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ఉన్న పాత్రను ప్రశంసిస్తూ,మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు.మహిళా చైతన్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు నిచ్చారు.రాష్ట్ర సేవికా సమితి మహిళా శాఖ కార్యక్రంలో పాల్గొన్న నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరిని ఢిల్లీలో నిర్వాహకులకు అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం ఎమ్మెల్యే కేఈ.శ్యాఃబాబు.



**పత్తికొండ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని పత్తికొండ ఎమ్మెల్యే కె ఈ.శ్యాంబాబు అన్నారు గురువారం స్థా నిక టిడిపి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను 75 మంది లబ్ధిదారులకు సం బంధించి 49 లక్షల79 వేల చెక్కులను ఎమ్మెల్యే కెఈ.శ్యాంబాబు చేతుల మీద పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కెఈ.శ్యాంబాబు మాట్లాడుతూ సీ ఎం రిలీఫ్ ఫండ్ వల్ల లబ్ధిదారులకు కొం తవరకు సహాయ పడుతుందని ఆయ న అన్నారు,అనంతరం వెల్దుర్తి,క్రిష్ణగిరి, పత్తికొండ,తుగ్గలి,మద్దికేర మండలాల కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులం దుకున్న లబ్ధిదారులు సీఎం.చంద్ర బా బు నాయుడుకు ఎమ్మెల్యే కెఈ.శ్యాం బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర టిడిపి జిల్లా సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి మనోహర్ చౌదరి పత్తికొండ సొసైటీ చైర్మన్ చందోలి రంగప్ప సోమ్లా నాయక్ టిడిపి మండల కన్వీనర్ కడవల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త...!!

**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు గ్రామంలోఎస్సీ కాలనీ లో డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని,మురుగు కాల్వలు సరిగా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు,మరియు 30 ఏళ్లుగా వర్షాల సమయంలో కాకులేరు వాగు వరదనీరు,ఆర్



అండ్ బి రోడ్డు బ్రిడ్జి చిన్నగా ఉండడంవల్ల ఎస్సీ కాలనీలోకి ఇళ్లల్లోకి నీరు చేరి,50 కుటుంబాలు నీటమునుగు తున్నాయని కాకులేరు వాగు బ్రిడ్జి,వెడల్పుకు సహకరించాల్సిందిగా మరియు నాలుగు సీ.సీ రోడ్లు ఇళ్ల కన్నా కిందికి (పల్లంగా) ఉండడంవల్ల సమస్యల తలెత్తుతున్నాయని మండల కన్వీనర్ ఖాతా.రమేష్ రెడ్డి,ఎస్సీ కాలనీవాసులు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ మంచి మార్కులతో ఫలితాలు సాధించి ఉత్తీర్ణులు కావాలి..!! ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని విజయవాణి స్కూలు యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు10వ తరగతి పబ్లిక్ పరీక్షలను,దృష్టిలో పెట్టుకొని,చదువుల తల్లి శ్రీశ్రీ సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులతోమాట్లాడి,వారిలో ధైర్యాన్ని నింపారు,ఉన్నత విద్యాభ్యాసానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు.ఈ పరీక్షలు బాగా రాయాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది,విద్యార్థి,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం చేసిన గాయం.. కూటమి ప్రభుత్వం చేయాల్సిందే న్యాయం

మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ

**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** వైయస్ఆర్సీపీ ప్రభుత్వం 2014 నుండి 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసినప్పటికీ అసంపూర్తిగా మిగిలిన వాటికీ 2019లో గద్దెనెక్కిన వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులపై వివక్ష చూపి ఒక పైసా కూడా ఖర్చు చేయకుండా తీరని అన్యాయం చేసిందని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వెంకటరమణ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఆ పార్టీ కార్యకర్తలు గృహాలు పనులు ప్రారంభించకుండానే కొందరికి 5000 రూపాయలు చొప్పున బిల్లులు చెల్లించి 2014 నుండి



2019 మధ్యకాలంలో గృహ లబ్ధిదారులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. అప్పట్లో ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని గృహ లబ్ధిదారులు అప్పులు చేసి ఆస్తులు తాకట్టు పెట్టి నిర్మాణాలు చేసుకున్న లబ్ధిదారులు అప్పులు కట్టలేక అధిక వడ్డీ భారాలుతో ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నారని తెలిపారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో బిల్లులు చెల్లించలేని లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం అధికారం చేపడితే బిల్లులు మంజూరు అవుతాయని గంపెడు ఆశతో కూటమికి అండగా నిలిచారని వారందరికి గృహాల బిల్లులు చెల్లించి ఆదుకోవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఎంతైనా ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే గృహ లబ్ధిదారులందరూ అగమ్య గోచర పరిస్థితిలో కొట్టుమిట్టాడే పరిస్థితి ఏర్పడుతుందని వెంకటరమణతెలిపారు

# జోగంపేటలో రైతు సంఘం మండల మహాసభ

-రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్




**గొలుగొండ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం జోగంపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల మహాసభ నిర్వహించారు. జోగంపేట, సుద్దలపాలెం, కొత్తపాలెం, డొంకాడ గ్రామాల నుంచి సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సభలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం పార్లమెంటులో చేయాలని, రైతులకు వ్యతిరేకంగా ఉన్న విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిస్తూ 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. జీడి పంట రైతులకు బీమా అమలు చేసి, జీడి పిక్కలకు సరైన మద్దతు ధర కల్పించాలని, రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, గొర్లి శివ, నారాయణ, లక్ష్మణ్, కృష్ణ, మల్లేష్, రాము, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 13 - 03 - 2026

## ఘనంగా చెరుకుపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, మార్చి 12, (అఖండ భూమి** న్యూస్ )రేపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దుండి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చెరుకుపల్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ముందుగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆరంబాక గ్రామపంచాయతీ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ లుక్క బాపనయ్య, కొత్తపల్లి సుబ్బయ్య ,చౌదరి రమేష్, ఉల్లంగుంట శ్రీరామ్ మూర్తి, ఊసరపు సత్యనారాయణ, పులిగడ్డ వెంకట శ్రీనివాసరావు, పైనం కరీముల్లా రెడ్డి, బదుగు ఫణి, బొట్టు సుబ్బారావు, పి కోటయ్య, కాటూరి బసవయ్య, కాంతారావు, సిద్దు, ఇస్సాకు, తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి సిటీ నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్ గారి కార్యాలయం

16వ వసంతంలోకి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ: రాజమండ్రి సిటీ లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు





**రాజమహేంద్రవరం; మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** మరోసారి విజయదుందుభి మోగిస్తాం.. జగన్ గారి పాలనే మళ్ళీ వస్తుంది: రాజమండ్రి సిటీ లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు, మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మార్గాని నాగేశ్వరరావు గారు, రాజమండ్రి పార్లమెంట్ సమన్వయ కర్త డాక్టర్ గూడూరు శ్రీనివాస్, మాజీ రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి గుర్రం గౌతం రామ్, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు వాసంశెట్టి గంగాధర రావు, దాసి వెంకటరావు, మజ్...

## ఈనెల 16వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షల ప్రారంభం. ఎంఈఓ శ్రీధర్



**మాచవరం మార్చి12 ( అఖండ భూమి న్యూస్)** ఈనెల అనగా మార్చి 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు మాచవరం మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు యాన్యువల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీధ ర్ గురువారం తెలిపారు. మాచవరం మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్, కు జీకే పబ్లిక్ హై స్కూల్ లలో ఎగ్జామ్స్ సెంటర్లో కేటాయించారని ఆయన అన్నారు మాచవరం జడ్పీ హైస్కూల్ నుండి 132 మంది విద్యార్థులు, మొర్జంపాడు 69, పిన్నెల్లి 58 ,జీబీ జీకే పిల్లుట్ల 42, కేజీబీవీ 38 ,జీకే పబ్లిక్ హై స్కూల్ నుండి 48 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలు వ్రాయనున్నారు. మొత్తం మండలం మండల స్థాయిలో ఏడు పాఠశాల నుండి 455 మంది విద్యార్థులు పరీక్షలు రాయన్నట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఆయా పరీక్షలకు ఉదయం 9 గంటల నుండి 12:45 నిమిషాల వరకు నిర్వహిస్తామన్నారు ఎగ్జామ్స్ సెంటర్లలో ప్రత్యేక పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంప్ ,త్రాగునీరు మెరుగైన వసతులను కల్పిస్తున్నామన్నారు పరీక్షా సెంటర్లో 144 సెక్షన్లు అమల్లో ఉంటుంది కాబట్టి ఎగ్జామ్స్ సెంటర్లకు వంద మీటర్ల దూరంలో ఎవరు ఉండకూడదు అన్నారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఈ పరీక్ష లు నిర్వహిస్తున్నామని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు

## మాచవరం కస్తూరి భాయ్ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి. ప్రిన్సిపల్ సుజాత



**మాచవరం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** మాచవరం పిల్లుట్ల లో గల కస్తూరిబాయి పాఠశాలకు అర్హులైన వారు ప్రవేశాలకు గురువారం నుండి దరఖాస్తు చేసుకోవాలని కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపల్ సుజాత గురువారం తెలిపారు 2026 - 2027 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి నుండి ఇంటర్ ఎంపీసీ గ్రూపు లో సీట్ల కొరకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఏప్రిల్ 13వ తేదీన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు .ఆసక్తి గల విద్యార్థులు అన్ని రకాల ధ్రువపత్రాలతో ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలన్నారు.విద్యార్థినిలు ఆధార్ కార్డు ,తల్లిదండ్రి ఆధార్ కార్డులు ,విద్యార్థిని యొక్క పాస్ ఫోటో ,రేషన్ కార్డ్ ,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు విద్యార్థులు వెంట తీసుకొని వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ సునీత కోరారు

## రంపచోడవరం గిరిజనాభివృద్ధి అధికారి వివాహానికి శుభాకాంక్షలు

### ఆశ్రమ పాఠశాలలకు మంజూరైన సౌకర్యాలపై అభినందనలు





**రంపచోడవరం, మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇటీవల వివాహం చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం కమిషన్ అధ్యక్షుడు సోళ్ల బొజ్జి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని, ఇద్దరూ సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అధికారులు చేపడుతున్న చర్యలను ఆయన ప్రశంసించారు. ఇటీవల రంపచోడవరం పరిధిలోని గిరిజన ఆశ్రమ బాలురు, బాలికల పాఠశాలలను సందర్శించిన సమయంలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి పాఠశాలలలో స్నానగదులకు తలుపులు ఏర్పాటు చేయడంతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు నీటి శుద్ధి యంత్రాన్ని మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో గిరిజన విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడటమే కాకుండా స్వచ్ఛమైన త్రాగునీరు కూడా లభించడం ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి దృష్ట్యా ఇటువంటి చర్యలు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని సోళ్ల బొజ్జి రెడ్డి వెల్లడించారు. భవిష్యత్తులో కూడా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# ప్రతీది రాజకీయం చేయడమే వైసిపి నైజమా..?

- ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- 20నెలల్లో సిటీ నియోజక వర్గంలో 510 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు
- రూ 4,36,38,493 లు లబ్ధిదారులకు ఇచ్చాం
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైనవారికి కూడా చెక్కులిచ్చాం
- వైసిపి హయాంలో ఒక్కటంటే ఒక్కరికి కూడా ఎందుకు ఇవ్వలేదు
- బాధితులకు సాయం చేయడానికి ఎందుకు ముందుకు రావడం లేదు?
- సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రతీ చిన్న అంశాన్ని రాజకీయం చేయడమే వైసిపి పనిగా పెట్టుకుందని... శవ రాజకీయాలు చేయడమే వారి నైజమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గడిచిన 20నెలల్లో 510మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల రూపంలో రూ 4 కోట్ల 36లక్షల 38వేల 493 లు అందించడం అందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. స్థానిక లలితానగర్‌లోని ఫారెస్ట్ కల్యాణ మండపంలో 62 మందికి సి ఎం ఆర్ రఫ్ చెక్కులు, రెండు ఎల్ ఓ సి లు కలిపి రూ 42 లక్షల 89వేల 541 లు ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైద్యం చేయించుకుని చెక్కులు రాక నిర్లక్ష్యానికి గురైన 8మందికి కూడా ఇప్పుడు రూ 6,48,288ల చెక్కులు ఇచ్చామని గర్వంగా చెబుతున్నామన్నారు. అలాగే రెండు ఎల్ ఓ సి లకు రూ 9,52,810 లు ఇచ్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. గతంలో 445 మందికి రూ 3,93,48,952 ఇచ్చామని, ప్రస్తుతం ఇచ్చిన వాటితో కలిపి కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 20నెలల్లో 510మందికి రూ 4,36,38,493 లను సహాయంగా ఇచ్చినట్లు వివరించారు. ఇంకా 105మందికి రూ 2,11,02,143 లు రావాల్సి ఉందన్నారు. వైసిపి హయాంలో ఈ నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్కటంటే ఒక్కరికి కూడా సీఎం ఆర్ ఎఫ్ చెక్కు ఎందుకు ఇవ్వలేక పోయారని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఇస్తామని చెప్పి మభ్యపెట్టి ఆశ చూపించి నిర్లక్ష్యానికి గురైనవారిని కూడా కూటమి ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఒక ప్రయివేటు పాల వ్యాపారి నిర్లక్ష్యం కారణంగా పాల కల్తీ వలన నగరంలో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అతడి తప్పు వలన కొంతమంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు వైద్యం చేయిస్తూ, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ 10లక్షలు చొప్పున ఆర్ధిక సాయం అందించామని ఆయన చెప్పారు. అయితే వైసిపికి చెందిన నాయకుడు శవరాజకీయాలు చేయడం శోచనీయమని ఆయన విమర్శించారు. సాయం చేయడం మానేసి, ఎవరు ఎప్పుడు పోతారా అని ఎదురుచూస్తూ, గొడవ చేయడం దారుణమన్నారు. అధికారంలో ఉన్నపుడు ఇసుక, మద్యంలో దోచేసిన దాంట్లో , కబ్జా చేసిన దాంట్లో నుంచి రూ 10లక్షల చొప్పున ఇద్దామని జగన్ దగ్గరికి వెళ్లి ఎందుకు అడగలేకపోతున్నారని, భయమా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. అన్నారు. రాజకీయాలు చేయడానికి ఇదా సమయం అన్నారు. అంతేకాదు, బొల్లినేనిలో నాగాంజలి ఆత్మహత్య ఘటన జరిగితే, జగన్మోహన్ రెడ్డి దగ్గరకు ఆమె తల్లిదండ్రులను తీసుకెళ్లి సాయం చేస్తామని చెప్పి, ఎందుకు చేయలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తీరా తాము మోసపోయామని ఆమె తల్లిదండ్రులు ఆవేదన చెందారని ఆయన అన్నారు. వారికి భవాని చారిటబుల్ ట్రస్టు తరపున రెండు లక్షల రూపాయలను అందజేశామని ఆయన గుర్తుచేశారు. రెయిన్ బో ఆసుపత్రిలో 2 సంవత్సరాల 9నెలల బాలుడు కల్తీ పాల ఘటనకు గురై చికిత్స పొంది మరణిస్తే, చూడ్డానికి వెళ్లినపుడు అతడి తండ్రి మీ ప్రయత్నం మీరుచేసారు, మంచి చికిత్స అందించారని, మీరు అండగా నిల్చిన తీరుని ఎప్పుడూ మరిచిపోలేమని చెప్పారని ఎమ్మెల్యే వాసు ప్రస్తావించారు. గత వైసిపి పాలనలో యువత దగాపడి తలదించుకున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డిస్సీ ఇచ్చిందని, ఐ టి పరిశ్రమలు తెస్తోందని యువత ఆనందంగా ఉందని అయితే విశాఖలో గూగుల్ రాకూడదని వైసిపి వాళ్ళు అడ్డుపడే ప్రయత్నం చేస్తూ, రాష్ట్రంలో ఏ పరిశ్రమ రాకూడదని భావిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రతీది రాజకీయం చేయడం, అడ్డంకి సృష్టించడం దారుణమన్నారు. వైసిపి హయాంలో రెచ్చిపోయిన రౌడీషీటర్ల పని పడుతున్నామని, శాంతిభద్రతలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, మజ్జి రాంబాబు, అత్తి సత్యనారాయణ, కాశీ నవీన్ కుమార్, నక్కా చిట్టిబాబు, పిక్కి నాగేంద్ర, వర్రే శ్రీనివాసరావు, కంటిపూడి శ్రీను, ఉప్పులూరి జానకి రామయ్య, జక్కంపూడి అర్జున్, మరుకుర్తి రవి యాదవ్, మళ్ల వెంకట రాజు, కేలం శ్రీను, దాస్యం ప్రసాద్, అగురు ధన్ రాజ్, చొప్పర్ల భద్రరావు, చింతపల్లి నాని, మాలే విజయలక్ష్మి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి, సయ్యద్ అప్సరి, పాలవలస భద్రం, బంగారు నాగేశ్వరరావు, బండారు శ్రీను, బొర్రా చిన్ని, ఈతలపాటి రవి, సలాది ఆనంద్, యాళ్ల శ్రీను, మామిడి శ్రీను, కందికొండ అనంత్, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి, వానపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిళారెడ్డి యాత్రకు విశేష ప్రజా స్పందన...

-హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు

-బాలేపల్లి మురళీధర్‌కు చిరు సత్కారం..









**రాజమహేంద్రవరం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** దేశానికి రాహుల్ గాంధీని ప్రధానిగా.. రాష్ట్రానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిళమ్మను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించేందుకు చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం కావడం పట్ల వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణా రాష్ట్రంలోని వికారాబాద్‌లో డిసిసి జిల్లా అధ్యక్షులకు శిక్షణా తరగతులు నిర్వహించారని తాను వాటికి హాజరైనట్టు తెలిపారు. ఇకపై అన్ని తాను రాజమండ్రి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని అక్కడ జరిగిన సమావేశం ద్వారా ఉత్తర్వులు అందుకున్నట్టు తెలిపారు. ముఖ్యమైన నగరాలు, కార్పొరేషన్ల పరిధిలోని అధ్యక్షులను డిసిసిలుగా కాంగ్రెస్ పరిగణిస్తోందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ శిక్షణా తరగతులకు హాజరై తమతో పాటు కుటుంబ సభ్యులతో కూడా ఆత్మీయంగా మాట్లాడారని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలోని గోపాలపురం, రాజానగరంలో జరిగిన షర్మిళారెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, ఇన్‌చార్జ్ కాకర్ల హరిబాబు విజయవంతం చేసారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆమె చేపట్టిన యాత్రకు విశేష ప్రజా స్పందన వచ్చిందన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ షర్మిళ యాత్ర సాగిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆమె స్పష్టమైన సంకేతాలు ఇచ్చారన్నారు. ఈ పథకాన్ని ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేసి ఉపాధి కూలీలకు దెబ్బకొట్టాలని కేంద్రం భావించడం దారుణమన్నారు. రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ పిలుపు మేరకు ఘర్ వాపస్ ఆవో కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దానిలో భాగంగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి దూరంగా ఉన్న వారందర్నీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్టు వివరించారు. చంద్రబాబు, జగన్ సహా అందరూ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన వారేనని, తిరిగి వచ్చిన వారందరికీ సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. ఇకపై పార్టీ కార్యక్రమాలు కూడా విస్తృతంగా కొనసాగుతాయని, కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కాంగ్రెస్ నాయకులు మోతా శారద, కాకర్ల హరిబాబు, డాక్టర్ రాజశేఖర్, బత్తిన చంద్రరావు, మేడవరపు భద్రం దొర, సింధియా రాణి, బర్రే సుబ్రహ్మణ్యం, తాడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమిలైన బాలేపల్లి మురళీధర్‌కు దుశ్శాలువాలతో చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు.

# మీ భవిష్యత్తు...మీ చేతుల్లోనే ఉంది....!!

ముఖ్య అతిథులుగా...

ఎం.భీమ్.రావు...!!

నందికొట్కూరు రూరల్ సి.ఐ..టీ.సుబ్రహ్మణ్యం...!!





**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలోని విద్యార్థులు చదువులో ముందుకు రాణించాలని చదువు అనే ఒక పందెం లాంటిది.నీకు ఇప్పుడు మార్చి ఏప్రిల్ నెల చాలా ముఖ్యమైనది.అందుకు మీరు ఈ రెండు నెలలు బాగా కష్టపడి ఎగ్జామ్లో రాణించినట్లయితే మీరు మంచి ఉద్యోగాలు చేసి ప్రతిభావంతులుగా తయారు కావచ్చు అన్నారు.నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ అండ్ గర్ల్స్ స్కూల్లో డొనేషన్ మూడు బ్లూ పెన్నులు,మూడు బ్లాక్ పెన్నులు,ఒక ప్యాడ్,పౌచ్,పెద్ద స్కేలు 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి సంస్థ ద్వారా ఎం.భీమ్.రావు అధ్యక్షన నందికొట్కూరు రూరల్ సీ.ఐ,టీ.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా మీ తల్లిదండ్రులు రైతు లేక రైతు కూలిగా పనిచేస్తున్నారే తప్ప వారు ఎంత కష్టపడినా పెట్టుబడులు రాక చేసిన కష్టం వృధా అయి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.కావున మీరు వారిపై దృష్టి సారించి వారిలా కష్టపడకుండా బాగా చదువుకొని విద్యావంతులుగా ఎదిగి ఉన్నతమైన స్థాయిలో కావాలని నందికొట్కూరు రూరల్ సీ.ఐ,సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు.అనంతరం ఎం.భీమ్.రావు వివరిస్తూ మా కంపెనీకి ఎంతో కొంత ఆదాయం వస్తుంది అందులో కొద్దిగా మంచి చదువులు చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు మా చిరు ఉడత సహాయం చేయడానికి మా కంపెనీ ద్వారా ముందుకు వచ్చామని విద్య అనేది చాలా ముఖ్యం ఈ స్కూల్లో 2004వ సంవత్సరం లో నేను ఎగ్జామ్ రాయడం జరిగింది అన్నారు.ఈ స్కూలు చాలా సిస్టమేటిగ్గా ఉంటుంది అన్నారు.కావున ఈ స్కూల్లో చదువుకోవడం చాలా అదృష్టం పిల్లలు మీరు చాలా జాగ్రత్తగా చదువుకొని ఎగ్జామ్లో మంచి రిజల్ట్ తెచ్చుకోవాలన్నారు.నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం జరిగింది అన్నారు.బాయ్స్ అండ్ గర్ల్స్ కు ఎగ్జామ్ రాసేందుకు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వడం జరిగిందని స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు రూరల్ సీ.ఐ సుబ్రహ్మణ్యం,ఆర్.ఎం.భీమ్ రావు,ఎం.చిన్నమణి,ఏ ఎస్ ఎం.లక్ష్మీ ప్రసాదరాజు,మురళి,ఎం.సురేష్ బాబు,కే.ప్రవీణ్ కుమార్,బి.శివ,నాగన్న,పృధ్వి,ప్రసాద్,కేశవ,మున్నయ్య,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల గోవిందగిరి ఆలయంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం పంపిణీ నిలిపివేత -- భక్తులకు నిరాశ





**రంపచోడవరం, మార్చి 12;(అఖండ భూమి న్యూస్)** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వచ్చే శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం ఎదురుచూస్తున్న భక్తులకు ఈ నెల చేదు వార్త అందింది. ప్రతి నెల రెండో శనివారం తిరుమల నుంచి పంపించే లడ్డూ ప్రసాదం ఈ నెలలో పంపిణీ జరగదని ఆలయ వర్గాలు వెల్లడించాయి. రంపచోడవరం రూరల్ మండలం ఐ.పోలవరం సమీపంలోని గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రానికి ప్రతి నెల తిరుమల నుంచి ప్రత్యేకంగా లడ్డూ ప్రసాదం పంపిణీ జరుగుతుంది. అయితే ఈ నెల కొన్ని అనివార్య కారణాల వల్ల రాష్ట్రంలో దేవస్థానం నిర్వహణలో ఉన్న అన్ని ఆలయాలకు లడ్డూ ప్రసాదం సరఫరా నిలిపివేసినట్లు దేవస్థానం ఉన్నతాధికారులు తెలియజేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ఉన్న భారీ డిమాండ్‌కు అనుగుణంగా తగినంత ఉత్పత్తి అందుబాటులో లేకపోవడంతో ఈ నెల పంపిణీ నిలిపివేయాల్సి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆలయ అధికారి రూపు శాయి కూడా ధృవీకరించారు. గోవిందగిరి శ్రీవారి సేవాబృందం సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఈ నెల రెండో శనివారం జరగాల్సిన లడ్డూ ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఉండదని భక్తులకు ముందుగానే తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల నుంచి తిరిగి సాధారణ విధానంలో లడ్డూ ప్రసాదం పంపిణీ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి నెల ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతుండటంతో ఈ నిర్ణయం వారికి నిరాశ కలిగించినప్పటికీ, భక్తులు దేవస్థానం నిర్ణయాన్ని అర్థం చేసుకోవాలని ఆలయ వర్గాలు కోరాయి.

## గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వైశాలికి ఘన సత్కారం

### -- సేవాభావంతో పేదలకు వైద్యం అందించాలని ఆకాంక్ష



**గోకవరం, మార్చి 12:(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా ప్రాణాలను కాపాడే వైద్యులు సమాజానికి కనిపించే దేవుళ్లతో సమానమని తూర్పుగోదావరి జిల్లా ఫైర్‌మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గండ్రెడ్డి మోహన్ పేర్కొన్నారు. గోకవరం ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా విధుల్లో చేరిన డాక్టర్ జి. వైశాలిని గోకవరం ప్రాణస్నేహితులు గ్రూప్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ రామలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్‌కు సాలువా కప్పి సత్కరించారు. అలాగే నూతనంగా విధుల్లో చేరిన డాక్టర్ వైశాలికి కూడా సాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాట్లాడుతూ గండ్రెడ్డి మోహన్, డాక్టర్ వైశాలి ప్రజలకు సేవాభావంతో వైద్యం అందించి పేద ప్రజల ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఓర్పు, సహనం, సేవా దృక్పథంతో పనిచేస్తే వైద్య రంగంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరెందరో పేదలకు ఆదరణగా నిలుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాణస్నేహితులు గ్రూప్ అసోసియేషన్ తరపున డాక్టర్ వైశాలి, డాక్టర్ రామలక్ష్మికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కందుల సత్యనారాయణ, కరాసు శివరామకృష్ణ, పల్లెల బాబి, మామిడి వీరభద్రరావు, దొండపాటి చంద్రశేఖర్, నక్కా రామరాజు, విశ్వం శెట్టి లక్ష్మణ్ శివకుమార్, బోటు శ్రీనివాస్, బత్తిన రామకృష్ణ, వైవీఎస్ నారాయణ, కంచర్ల ముద్దుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా ఈ కార్యక్రమం గోకవరం ప్రాంతంలో వైద్య సేవలకు ప్రాధాన్యతను చాటుతూ, ప్రజలకు సేవ చేసే వైద్యుల పట్ల సమాజం చూపుతున్న గౌరవాన్ని ప్రతిబింబించింది.

# ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అధిక సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

మండల కన్వీనర్, దోమకాల వెంకటేశ్వర్లు







**పుల్లల చెరువు , మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రమైన పుల్లల చెరువు లో గురువారం పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ ఆదేశాల తో పుల్లల చెరువులోని స్థానిక బస్ స్టాండ్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మండల కన్వీనర్, దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం నిర్వహించిన ఈవేడుకలకు పార్టీ సీనియర్ నేతలు ప్రకాశం జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ జానకి రఘు, చాపల మడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణ రెడ్డి (సత్తిరెడ్డి) ,నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి , మల్లపాలెం సర్పంచ్ రమణారెడ్డి., జడ్పీటిసి వాగ్య నాయక్, వైస్ ఎంపీపీ లింగంగుంటల రాములు,కేవీ దినేష్ మండల యూత్ అధ్యక్షులు, ఐటీవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు తంగిరాల నాసరరెడ్డి , శరణ్ రెడ్డి ,యల్లరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడి ఎన్నికలు హామీలు అమలు జరిగేలా చూడాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. అలాగే 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికొకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొంగల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజాన్న ఆశయ సాధనలో ఎన్ని అడంకులేదురైనా వెనుకడుగు వేయకుండా ప్రజల నమ్మకంతో ఎదిగిన పార్టీ వై ఎస్ఆర్ సిపి అని ఇందుకోసం నితరంతరం ప్రజలపక్షాన నిలుస్తూ, వారి కష్టాల్లో తోడుగా ఉంటూ సాగిస్తున్న ఈ ప్రస్థానాన్ని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకువెళతానని ఇక్కడ పాల్గొన్న వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.ఈ 16 వ వసంతంలోకిఅడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు శుభాకంక్షలు తెలిపారు. అలాగే వైయస్ ఎంపీపీ లింగంగుంటల రాములు,మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా, అధికారం ఉన్నా లేకున్నా, ప్రజల పక్షంలో పోరాటం కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కొనియాడారు, ప్రత్యర్థులు చెప్పిన అబద్ధాలతో ప్రజలను మోసం చేశారు. అని కొనియాడారు...

# గ్యాస్ సిలిండర్ సరఫరాలో కృతిమ కొరత సృష్టిస్తున్న ఏజెన్సీలు ,...!?

కృత్రిమ కొరతతో బ్లాక్ మార్కెట్లోజోరుగా అమ్మకాలు..!?

సమృద్ధిగా ఎల్పీజీ నిల్వలు ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టీకరణ

గ్యాస్ సిలిండర్ బుక్ చేసి రోజులు గడుస్తున్న నేటికి డెలివరీ కానీ సిలెండర్ లు...

గ్యాస్ రిఫిల్ బుక్ చేసేందుకు పని చేయని ఏజెన్సీల ఫోన్ లు...

డెలివరీ బాయ్ లకు సంప్రదించాలనుకున్న పని చేయని ఫోన్లు..

పండుగల వేళ ఆందోళనలో పేద మధ్య తరగతి కుటుంబాలు..

కమర్షియల్ అవసరాలకోసం ఈ విధముగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగ దారులు..

గృహ వినియోగ దారులకు గ్యాస్ సరఫరా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న వినియోగ దారులు

**చిలకలూరిపేట మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** ఇరాన్ యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వస్తున్న వార్తలతో ప్రజల్లో ఏర్పడిన భయాందోళనలను సొమ్ము చేసుకునేందుకు కొందరు గ్యాస్ సరఫరాదారులు కృత్రిమ కొరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.గ్యాస్ ఏజెన్సీలో స్టాక్ లేకపోవడంతో,రంజాన్ మాసం కావడంతో ఎల్పీజీ అత్యవసరమని బ్లాక్ మార్కెట్లో రూ. 1,300 ఇచ్చి గ్యాస్ సిలిండర్ కొనవలసి వచ్చిందని ,పల్నాడు జిల్లా కు చెందిన మహిళ ఒకరు తెలిపారు. గత 10 రోజులుగా ప్రజలు భయాందోళనలతో అవసరం ఉన్న లేకున్న ఎల్పీజీని కొనుగోలు చేస్తున్నట్లు గ్యాస్ ఏజెన్సీకు చెందిన సిలిండర్ డెలివరీ ఉద్యోగి ఒకరు చెప్పారు. గతవారం ఎల్పీజీ సిలిండర్ ధరను పెంచిన కేంద్రం సిలిండర్ రీబుకింగ్ నిబంధనలను కఠినతరం చేసింది. ఎల్పీజీ సిలిండర్లపై ఆంక్షలు పెంచిన దరిమిలా గ్యాప్ సిలెండర్ సరఫరా పై ప్రజల్లో ఆందోళనలు నెలకొన్నాయి

**పట్టణంలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమస్యలు....**

వరసగా రంజన్,ఉగాది ఈస్టర్ పండుగల వేళ పట్టణానికి చెందిన అన్ని వర్గాల వినియోగ దారులు ముఖ్యంగా గృహిణులు గత పది రోజులుగా ఏనాడు చూడని ఎన్నడు వినని ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ సరఫరా సమస్యలతో ఆందోళన చెందుతున్నారు,ఇరాన్ పై ఇజ్రాయెల్,అమెరికా సంయుక్తంగా యుద్ధం ప్రకటించి దాడి మెదలు పెట్టింది ఫిబ్రవరి 28 తేదీన అయితే మార్చి నెలలో గ్యాస్ రిఫిల్ బుక్ చేసుకున్న చాలామంది తమకు ఇంకా రిఫిల్ డెలివరీ కాలేదని చెప్తున్నారు,అంటే సుమారుగా 10 రోజులు అవుతుంది,దీనిపై గ్యాస్ ఏజెన్సీలు కానివ్వండి ,డెలివరీ బాయ్ లు కానివ్వండి సరైన సమాధానాలు చెప్పకుండా మా దగ్గర స్టాక్ లేదని పై నుంచి స్టాక్ వస్తుంది, రావాలని వచ్చిన వెంటనే డెలివరీ చేస్తామని ఇలా పొంతన లేని సమాధానాలు చెప్తూ మాటలు పూర్తి కాక మునుపే ఫోన్ కట్ చేస్తున్నారని వాపోతున్నారు,

**గ్యాస్ రిఫిల్ బుకింగ్ సమస్యలు...**

మార్చి నెలలో గ్యాస్ రిఫిల్ బుకింగ్ చేసేందుకు యత్నించిన



వినియోగదారులకు

**2,3 గంటలవరకు ఫోన్లు కలవక పోవడం లాంటి విచిత్రమైన అనుభవాలు చాలా ఎదురవుతున్నాయట..**

పండుగలు సమీపించే కొద్ది ఇదే విధమైన వాతావరణం ఉంటే గృహిణులలో ఆందోళన హెచ్చుమీరే అవకాశాలు లేక పోలేదు,మున్ముందు గ్యాస్ సిలిండర్ల కోసం మహిళలు ఖాళీ సిలెండర్లతో ఏజన్సీల ముందు క్యూ కట్టకుండ ఉండాలంటే అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని గ్యాస్ ఏజన్సీలు నుంచి ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ లు బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అడ్డుకట్టు వేసి, గృహ వినియోగదారులకు గ్యాస్ బుకింగ్ ప్రాధాన్యత క్రమంలో డెలివరీ అదేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు వేడుకుంటున్నారు

## లింగంపేటలో శ్రీ నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు ఘనంగా ప్రారంభం



**గొలుగొండ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో శ్రీనూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు బుధవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ వరలక్ష్మికొండలరావు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా గరగలను ఎత్తుకొని ఊరేగింపును ప్రారంభించారు. భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఈ ఊరేగింపు లింగంపేట గ్రామ వీధుల గుండా గొలుగొండ మండలంలోని జోగంపేట గ్రామం వరకు భక్తి వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కాగా ఆట పది రోజులు పాటు అమ్మవారి ఉత్సవాల సందర్భంగా తీర్థ మహోత్సవాలు వైభవంగా జరుగుతాయి.

## పాతమాల్లంపేటలో సీలింగ్ భూమిపై అక్రమంగా హక్కుల పొందేందుకు ప్రయత్నాలు

- గొలుగొండ తహసీల్దార్ కు సర్పంచ్ ఫిర్యాదు



**గొలుగొండ మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాతమాల్లంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 850లో ఉన్న సుమారు 150 ఎకరాల సీలింగ్ భూమిపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా హక్కులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామ సర్పంచ్ మామిడ ఆదిలక్ష్మి తహసీల్దార్‌కు విన్నపం చేశారు. గతంలో ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఈ భూమిని 80 మంది రైతులకు కేటాయించగా, ప్రస్తుతం వారి పేర్లలో చట్టబద్ధంగా నమోదై సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల కొందరు తప్పుడు పత్రాలు తయారు చేసి భూమిని తమ పేర్లకు ఎక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో సర్వే నం.850లోని భూమిని వెంటనే ల్యాండ్ డిస్ప్యూట్‌గా నమోదు చేసి, ఎలాంటి అక్రమ మార్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. అలాగే రైతుల హక్కులను కాపాడేలా రెవెన్యూ రికార్డుల్లో రక్షణ చర్యలు చేపట్టాలని విన్నపంలో పేర్కొన్నారు.

## గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి

ధవలేశ్వరం గ్రామంలో పలు సమస్యలను అకస్మితంగా స్వయంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...



**రాజమహేంద్రవరం; మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు ధవలేశ్వరం గ్రామంలో ఎర్ర కొండ ఏరియా, వీరభద్ర నగర్ కాలనీ, బరియల్ గ్రౌండ్ ప్రాంతాలలో ఉన్న రోడ్డు మరియు డ్రైనేజీలను గోరంట్ల స్వయంగా పరిశీలించారు. స్థానిక మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఎర్ర కొండ ఏరియాలో మెయిన్ డ్రైనేజీ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని త్వరలో పనులు మొదలు పెడతామని, బరియల్ గ్రౌండ్ ని ఆనుకొని ఉన్న వీరభద్ర నగర్ కాలనీ ఏరియాలలో రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వారితోపాటు రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, జి.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధినేత గాలి సుబ్బరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యర్రగొండపాలెం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపా లెం పట్టణంలో గురువారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం మండల కన్వీనర్ ఏకుల ముసలా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డిలు ఎగురవేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలకు సీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ముసలారెడ్డి మాట్లాడుతూ వైసీపీ 15 ఏళ్ల పూర్తిచేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. ఎన్నో పోరాటాలతో పార్టీ అంచెలంచె లుగా ఎదిగిందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన సువర్ణ అక్షరాలతో లిఖించ బడేలా సాగిందన్నారు. బలహీన వర్గాలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చి నా వైసీపీని గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా సిద్ధం గా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, జడ్పీటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచ్ అరుణ భాయి,ఎమ్మెల్యే పిఏ కోటి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జగనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రాజమహేంద్రవరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో నిర్వహించిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం

బిజెపి ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాలికల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రారంభించిన హ్యూమన్ పప్పిలోమా వైరస్ వాక్సినేషన్ కార్యక్రమం ఎంతో గొప్ప మరియు దూరదృష్టి కలిగిన నిర్ణయం. ఈ మహత్తరమైన కార్యక్రమానికి ప్రేరణ పొంది, ఈరోజు రాజమహేంద్రవరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో నిర్వహించిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు . రాష్ట్ర సెక్రటరీ బొమ్మల దత్తు , పాల్గొని కొంతమంది బాలికలకు టీకాలు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో మహిళలను సర్వికల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది. బాలికల ఆరోగ్య రక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు దేశానికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిస్తాయి వీర్రాజు గారు అన్నారు.నందివాడ సత్యనారాయణ, వీర వీరంజనేయులు, కూటమి నాయకులు. నందివాడ దినేష్, బుడ్డిగ గోపాలకృష్ణ మూర్తి, మర్రి దుర్గ శ్రీనివాస్, , యళ్ల మూర్తి, మద్దుకురి బుజ్జి, యేడిద వెంకటేష్, కాలేపు సత్య సాయిరామ్ , బండి ప్రసాద్, కృష్ణమాచారి, సత్య, చిన్నారావు, భువన్ , తంగేల్ల శ్రీనివాస్,తలాటం యూపీహెచ్సీ హేమలత, డాక్టర్ పి ఆమని ,హెచ్ పి వై అరుణమ్మ, ఏ అన్నం ఏఎన్ఎం ,స్వరూప రాణి, లక్ష్మి వీరభవాని, ఆశా వర్కర్స్ దేవి జ్యోతి ,దేవిక వెంకటలక్ష్మి నరసమ్మ ,నాగలక్ష్మి సత్య, తదితరులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నూతన ఎస్పైను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రిలియంట్ హైస్కూల్ సిబ్బంది



**యర్రగొండపాలెం మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నూతనంగా ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన దేవకుమార్ ని యర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ బి. కుల్లాయప్ప (కె.పి.) మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం ప్రజల సమస్యలపై యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల కోసం రంగంలోకి దిగిన ఎంపీడీవో



**కాత్రేనికోన మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోన స్వర్ణ గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ నారాయణ ఆకస్మిక సందర్శన చేసారు. స్వర్ణ గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్న పౌర సేవలపై ఆరాతీశారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని హితవు పలికారు. అనంతరం ఇంటి పన్ను వసూలుకై క్షేత్ర స్థాయిలో పర్యటించారు. విధిగా ఇంటిపన్ను చెల్లించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఆయన వెంటపంచాయతీ కార్యదర్శి జె వి సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ లో కొయ్యూరు విద్యార్థుల ప్రతిభ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పాడేరు జిల్లా స్థాయిలో ఎస్ ఎఫ్ ఐ వారు నిర్వహించిన టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో కొయ్యూరు మండలం ఏపిఆర్ట్రైబల్ వెల్ఫియర్ రెసిడెంట్స్ స్కూల్, మరియు కొయ్యూరు గర్ల్స్ నుంచి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు.ఈ మేరకు ప్రథమ బహుమతిగా జీ. సంతోష్, ద్వితీయ బహుమతిగా ఎస్. హేమంత్ సాయి అనే విద్యార్థులు గెలుపొందారు. ఈ మేరకు గురువారం పాడేరు లో ఐటిడిఏ డి డీ చేతుల మీదుగా ఈ బహుమతులను ఆయా విద్యార్థులు అందుకున్నారు. ఎస్ ఎఫ్ ఐ సంఘం తరుపున నిర్వహించిన ఈ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో విజేతలుగా బహుమతులు పొందిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలువురు సబ్జెక్టు టీచర్స్, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం...!!



**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని16 వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ ముఖ్య మంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి 16 సంవత్సరాలు సందర్భంగా చాలా సంతోషంగా ఉంది అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలంతో రాష్ట్రంలో ఒకసారి అధికారాన్ని సాధించిందని,కార్యకర్తల బలము పార్టీకి ఎంతో అవసరమని ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేయాలని సూచించారు.వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ దారం.సుధీర్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీకి పనిచేయాలన్నారు.అలాగే పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ ఎప్పుడు గుర్తుంచుకొని వారి పట్ల పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అన్నారు.వైస్సార్సీపీ పార్టీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధి కోసం పని చేసిందన్నారు.అంతే కాకుండా రాష్ట్ర అభివృద్ధి విషయంలో కూడా ఎవరు చేయని అభివృద్ధి పార్టీ చేసిందన్నారు.సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళల పార్టీ పని చేసింది అన్నారు.ఈ విషయాలను ప్రజల వద్దకు తీసుకొని పోయి వారికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీ అబ్దుల్ జబ్బర్,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం...!!



**నందికొట్కూరు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 14 సంవత్సరాలు వయసు కలిగిన బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్.గంగాధర్ పర్యవేక్షణలో ఘనంగా ప్రారంభించడం జరిగింది.అనంతరం నలుగురు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్.వాహబ్ హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ విజయ లక్ష్మమ్మ,ఏ.ఎన్.ఎం దొరకమ్మ,ఎం.ఎల్.హెచ్ పి,రాజ్ కుమార్,ఫార్మసిస్టు వెంకటేశ్వర్లు,ల్యాబ్ టెక్నీషియన్ చెంచన్న,ఆశా కార్యకర్తలు,మరియు మండల ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపాడు జడ్పీ హైస్కూల్ లో సరస్వతీ పూజ



**క్రిష్ణగిరి మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు సరస్వతీ పూజలో పాల్గొన్నారు. పదవ తరగతి పరీక్షలు వ్రాసే 142 మంది విద్యార్థులకు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పరీక్షల పాడ్, రెండు పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ తో పాటు పెన్నులు ఇచ్చిన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాడి పరిశ్రమ పట్ల రైతులు ఆసక్తి పెంపొందించుకోవాలి : ఏడి బెల్లంకొండ నాంచారయ్య



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి, మార్చి 12, (అఖండభూమి న్యూస్)** మండల పరిధి లోని బలుసుల పాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో గురువారం లేగ దూడల అందాల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పుంగనూరు ,ఒంగోలు వంటి పలు రకాల జాతులకు సంబంధించిన లేగదూడలను రైతులు పోటీల్లో ప్రదర్శించారు. నెలల వ్యవధిలో ఉన్న పలు లేగ దూడలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయ రంగంలో ఒకప్పుడు పశువుల పాత్ర అత్యంత కీలకమైనదని యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చినాక పాడి పరిశ్రమపై రైతులు ఆసక్తిని చూపించలేకపోతున్నారని శిబిరం నిర్వాహకులు కొనకాల రవికిరణ్ అన్నారు. నేటి ఆధునిక వ్యవసాయంలో పాడి పరిశ్రమ పాత్ర ఎంతో కీలకమైనదని అసిస్టెంట్ డైరెక్టర్ బెల్లంకొండ నాంచారయ్య అన్నారు కానీ ఫైర్లలో రసాయన ఎరువులు, మందులు పిచికారి వలన కలిగే అనర్థాల పట్ల రైతులు ఇప్పటికే ఎంతో అవగాహన కలిగి ఉండటం శుభ పరిణామం అన్నారు. తద్వారా సేంద్రీయ వ్యవసాయ విధానాలపై ఎప్పటికప్పుడు రైతులు ఆసక్తిని పెంపొందించుకోవడం ఈ విధానంలో పశువుల పాత్ర ప్రధాన భూమిక పోషించటం రాబోవు కాలంలో పశువుల పోషణ లాభదాయక దిశగా సాగుతుందనటంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదన్నారు. ప్రభుత్వం పశువుల పోషణ పట్ల ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకొని పశువుల పెంపకం ద్వారా స్వయం సమృద్ధిని సాధించాలని కొనకాల రవి కిరణ్ సూచించారు. అనంతరం ఉత్తమ లేగదూడలకు బహుమతులను మరియు శిబిరంలో పాల్గొన్న పశు పోషకులందరికీ ప్రోత్సాహకాలను ఆయన గ్రామ సర్పంచి, అధికారులతో అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జానకి రామయ్య, పశు వైద్య అధికారిని జోత్స్న, గ్రామస్తులు ,రైతులు, పలువురు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 13 - 03 - 2026

## పుల్లల చెరువు కే. జీ.బి.వి.కి దరఖాస్తుల ఆవకాశం

ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి




**పుల్లల చెరువు మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రంలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అడ్మిషన్స్ అప్లై చేసుకోవడనికి విద్యార్థులకు శుభవార్త, పుల్లల చెరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆసక్తి గల విద్యార్థులకు ఆరవ తరగతి విద్యార్థులుకు, 40సీట్లు ,ఇంటర్ ఫస్టియర్ స్టూడెంట్స్ 40 సీట్లు ఇంటర్ సెకండియర్ స్టూడెంట్స్ 8 మంది కి . ౹ాజ, ౹ౌ దీజ, ౹ౌాజ, లకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు బైపిసి గ్రూప్ ఇంగ్లీష్ మీడియం కు అప్లై చేసుకోవడానికి దరఖాస్తులు ఖాళీగా ఉన్నాయని పుల్లలచెరువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి తెలియజేశారు. కావున పులల చెరువు మండల పరిధిలోని ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు 12వ తారీకు నుంచి ఏప్రిల్ ఒకటి వరకు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి తెలిపారు..ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ పుల్లలచెరువు కేజీబీవీలో తరగతి గదులు విశాలంగా నాణ్యమైన భోజనంతో యూనిఫామ్స్, బుక్స్, షూస్, తో పాటు ఈవినింగ్ టైం స్నాక్స్ తో స్టడీ అవర్స్ తో విద్యార్థులను క్రమశిక్షణలో కాపాడుతూ ఉంటుందని ఒక భద్రతతో 9 సీసీ కెమెరాలు ఆధ్వర్యంలో కేజీబీవీ చూస్తుందని ప్రిన్సిపాల్ లీల్లీ ప్రకాష్ వాని తెలిపారు.అలాగే విద్యార్థులు మంచి మీమార్కులతో పాస్ అవుత సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు నాయకత్వ లక్షణాలు, క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి తల్లి లాంటి శిక్షణతో తల్లి పిల్లలను ఎంతగా శ్రద్ధతో, ప్రేమతో, క్రేష్టంగా చూసుకుంటుందో, అంతే శ్రద్ధతో విద్యార్థులకు విద్యాభ్యాసం, నైతిక విలువలు నేర్పడం తండ్రి లాంటి రక్షణ తండ్రి పిల్లలను ఎంతగా రక్షిస్తాడో, అంతే రక్షణ విద్యార్థులకు కాలేజ్, టీచర్లు అందిస్తారు. భద్రత, మార్గదర్శకత్వం, అవకాశాలు కల్పించడం ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి కేజీబీవీ బాధ్యత వహిస్తుందని తెలిపారు.ఇట్లు పుల్లలచెరువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి సెల్ నెంబర్ 9515060074

## హైదరాబాద్ నగర పాలనలో కొత్త మార్పులు




**హైదరాబాద్ మార్చి 12.(అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ నగర పాలనలో పెద్ద మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు సమాచారం. నగరాన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించే ప్రతిపాదనతో పాటు కొత్త పట్టణ పాలన చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కొత్త చట్టం అమల్లోకి వస్తే నగర పాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. భవన నిర్మాణాల అనుమతులు, రహదారుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక వంటి ప్రధాన వ్యవహారాలు కేంద్రీకృత విధానంలో నిర్వహించబడతాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్ల అధికారాలను కొంత మేరకు పరిమితం చేసి, పాలనను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ ఆధీనంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. హైదరాబాద్ నగరం విస్తరణ దృష్ట్యా పరిపాలనను సులభతరం చేయడం, సేవలను వేగవంతంగా అందించడమే ఈ నిర్ణయానికి కారణమని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాలు, ప్రజాప్రతినిధుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త చట్టం రూపకల్పనపై ప్రభుత్వం త్వరలో స్పష్టమైన ప్రకటన చేయనున్నట్లు సమాచారం....

## అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్రూమ్ ఇవ్వాలని బిజెపి ఆధ్వర్యంలో బిక్షాటన






**బెల్లంపల్లి మార్చి 12(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని షాప్ షాపుకు తిరుగుతూ జోలె పట్టి బిక్షాటన చేసిన జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్,ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో నిన్న విడుదల చేసిన డబల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించిన జాబితాను విడుదల చేయడం జరిగింది.ఆ జాబితాలో కాంగ్రెస్ నాయకులైతే ఇంద్రమ్మ ఇళ్లయినా వస్తాది,లేదా డబల్ బెడ్ రూమ్ ఐన వస్తాయి అనే విధంగా ఆ జాబితా ఉందన్నారు. గతంలో ఇద్దరు కాంగ్రెస్ నాయకులు ఒక డబుల్ బెడ్ రూమ్ రావాలంటే 3 లక్షల రూపాయలు ఇచ్చే వాళ్లను చూసుకోండి వాళ్ళకి ఇప్పిదం అని మాట్లాడుకున్న రికార్డింగ్ బెల్లంపల్లిలో చాలామంది వినే ఉంటారు. ఇప్పుడు ఈ లిస్టులో ఒక్కొక్కరి చొప్పున 3 లక్షలు వసూలు చేస్తే సుమారు ఐదు కోట్ల కుంభకోణమన్నారు.ఈ కుంభకోణం స్థానిక ఎమ్మెల్యే అయన పీఏ ల కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. నిరుపేద ప్రజలు లక్షల రూపాయల లంచం ఇచ్చే పరిస్థితిలో లేరు కాబట్టి వారి పక్షాన భారతీయ జనతా పార్టీ తరపున బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ భిక్షాటన చేసి వచ్చిన డబ్బుని ఇందిరమ్మ ఇండ్లకు సంబంధిత వారికీ ఇవ్వడం జరిగుతుందన్నారు.ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే కి తెలియకుండానే జరుగుతుందా అని భారతీయ జనతా పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామన్నారు.అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్లు కేటాయించని ఎడల భారతీయ జనతా పార్టీ నిరుపేదల పక్షాన కొట్లాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్,పట్టణ కోశాధికారి సంతోష్ అగర్వాల్,సుక్క మల్లేష్,సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి, పుల్లూరి రాము,పుల్లె ప్రశాంత్,ఎర్రోజు శ్రీనివాస్,జంగంపల్లి సాగర్,పోలోజు సందీప్,గాద సూర్య తేజ వంశీ, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సన్నిహితుడు మాజీ జెడ్పిటిసి పాడే మోసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి అంతిమయాత్రలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని గురువారం తన మానవత్వాన్ని చాటుకున్నారు. మోహన్ రెడ్డి చివరి మజిలీలో షబ్బీర్ అలీ వారి నివాసానికి చేరుకుని భౌతికకాయంపై పూలగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో షబ్బీర్ అలీ గారు స్వయంగా పాడే మోసి తన ముఖ్య అనుచరుడి పట్ల ఉన్న ఆత్మీయతను, అనుబంధాన్ని చాటుకున్నారు. అందరితో కలిసి నడుస్తూ చివరి యాత్రలో పాల్గొనడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ. మోహన్ రెడ్డి పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మంచి నాయకుడు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటాను” అని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ కొరత.. హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడే పరిస్థితి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత ప్రభావం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలపై కూడా పడుతోంది. గ్యాస్ సరఫరా తగ్గిపోవడంతో అనేక హోటళ్లు, రెస్టారెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మరో రెండు రోజుల్లో పలు హోటళ్లు పూర్తిస్థాయిలో మూతపడే అవకాశం ఉందని యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు. తిరుపతిలో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో చాలా హోటళ్లలో కట్టెల పొయ్యిలపై వంటలు చేస్తున్నారు. అయితే కట్టెల ధరలు కూడా పెరగడంతో హోటల్ యజమానులకు అదనపు భారం పడుతోంది. ఇక దేశంలోని ప్రముఖ ఆలయాలు కూడా ఈ గ్యాస్ కొరత ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. అయోధ్యలో బాలరాముడి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుండగా, రోజుకు సుమారు 20 వేల మందికి భోజన ప్రసాదం అందిస్తున్నారు. కానీ గ్యాస్ సంక్షోభం కారణంగా అక్కడి 'రామ్ రసోయి' అన్నప్రసాద కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు నిర్వాహకులు నోటీసు జారీ చేశారు.

# దివ్యాంగుల భవిత స్కూల్లో స్వీట్స్,చల్లని పానీయాలు పంపిణీ












**వెల్దుర్తి మార్చి 12 (అఖండ భూమి) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం స్థానికంగా గురువారం రోజు గంగాధర్ నాయుడి కుమారుడు కీ.శే.దత్త సాయికుమార్ యొక్క తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా ఉదయము పేదలకు అల్పాహార పంపిణీ తదుపరి స్థానిక వెల్దుర్తిలోని ఎంపీపీ మెయిన్ స్కూల్ లో ఉన్న దివ్యాంగుల భవిత వికలాంగుల స్కూల్ పిల్లలకు స్వీట్స్, పండ్లు, చల్లనిపానీయాలు(జ్యూస్ )ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ మాట్లాడుతూ కీ.శే. దత్త సాయి కుమారు అబ్బాయికి నివాళులర్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు దివ్యాంగుల పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చాలా చేయాలని కోరుతూ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల టీచర్ అరుణ మరియు స్వరూప రాణి మరియు నాయకంటి సూర్యచంద్ర మాట్లాడుతూ గంగాధర్ నాయుడి కుమారుడైన కీ.శే.దత్త సాయికుమార్ కి మొదటగా నివాళులర్పిస్తూ ఆయన ఆత్మకి శాంతి చేకూర్చలని కోరుతూ దివ్యాంగుల పిల్లలకు స్వీట్స్, చల్లని పానీయాలు ఇవ్వడం మంచి కార్యక్రమం అని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిత స్కూలు దివ్యాంగుల టీచర్స్ . అరుణ. స్వరూప రాణి,దివ్యాంగులు పిల్లలు,తల్లిదండ్రులు,ఆయాలు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన నూతన పాలకవర్గాలు

గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి...






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీ లుగా తీర్చిదిద్దాలని, భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి పథం లో ముందుండి, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సర్పంచ్, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్లు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించేందుకు గురువారం కళాభారతి వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తేది 06 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు అమలు చేయనున్న ఈ కార్యాచరణ ప్రణాళిక పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం “జయ జయ హే తెలంగాణ” గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.అదేవిధంగా 10 థీమ్‌లపై పూర్తి అవగాహన కలిగి గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, విద్యా మరియు ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను స్వచ్ఛంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు కలెక్టర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కింద 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు , సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి హాజరు నమోదు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) వివరించగా, తాగునీటి సరఫరా , వేసవి కార్యాచరణ ప్రణాళికపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ఎస్ డబ్లు) వివరణ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం (ఈజీఎస్), ఎస్ ఈ ఆర్ పి కార్యక్రమాలు, వనమహోత్సవం, నర్సరీల ఏర్పాటు, పచ్చదనం పెంపు, అలాగే పట్టణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై డి ఆర్ డి ఓ వివరించారు. నాణ్యమైన విద్య అందించడం, మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం) సమర్థవంతమైన అమలు, విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌లను తగ్గించే చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు నివాస విద్యాసంస్థల పరిస్థితిపై డీఎస్సీ డి ఓ వివరాలు అందించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం ప్రసూతి, శిశు సంరక్షణ, రోగనిరోధకత, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాలకు రిఫరల్ విధానం, వెక్టర్ జనిత వ్యాధుల నియంత్రణపై డి ఎండ హెచ్ ఓ , బి సి హెచ్ ఓ వివరించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏసిపి నిర్వహించగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు సంబంధించిన సి పి ఆర్ ప్రదర్శనను బి ఎండ హెచ్ ఓ బృందం నిర్వహించింది. డ్రగ్స్ వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, అంగన్‌వాడీ కేంద్రాల సేవలు, పోషకాహారం, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, ఎస్ఏఎం/ఎం ఏ ఎం కేసుల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. పంటల వైవిధ్యీకరణ, సౌర వ్యవస్థల ప్రయోజనాలు, నేల ఆరోగ్య కార్డుల జారీ, యూరియా యాప్ వినియోగం, నానో యూరియా ప్రయోజనాలపై జిల్లా వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగుపై జిల్లా ఉద్యాన శాఖ అధికారి (డి హెచ్ ఎస్ ఓ) వివరించగా, పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ సంరక్షణపై జిల్లా అటవీ అధికారి (డి ఎఫ్ ఓ) వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై పీడీ హౌసింగ్ వివరాలు అందించారు. అదనంగా క్రీడలు , యువజన కార్యకలాపాల ప్రోత్సాహంపై జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,ౘూ చైతన్య, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, చైర్మెన్ లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

బెల్లంపల్లి కొత్త బస్టాండ్ దగ్గర ఎంసిపిఐయు అమరవీరుల స్థూపం వద్ద వాల్ పోస్టర్లు విడుదల చేసిన ఎంసీపీఐయు పార్టీ నాయకులు




**బెల్లంపల్లి మార్చి 12(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు,ఎంసీపీఐయు పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...కామ్రేడ్ ఓంకార్ తన ఆరున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఏ శక్తులకు లొంగ కుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడు నిత్యం ప్రజల కోసం జీవించిన ఆయనను శత్రువు హత్య దాడులు చేసిన చావుకు తలవంచని మృత్యుంజయుడనీ ప్రజా సమస్యలపై చట్టసభలలో ప్రజాగణం వినిపించిన అసెంబ్లీ టైగర్ గా తెలుగు రాష్ట్రాల ప్రజల మెచ్చిన నిస్వార్ధ ప్రజా సేవకుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అని,1926 మే 12 నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం,ఏపూరులో మద్ది కాయల రామయ్య,అనంతలక్ష్మి దంపతులకు మొదటి సంతానంగా జన్మించారని,ఏపూరులో నాలుగో తరగతి వరకు చదివి ఆ తర్వాత పెద్దగా చదువుకోలేదని నాటి రాజకీయ సామాజిక పరిస్థితులు ఓంకార్ తిరుగుబాటుకు సాయుధ పోరాటానికి దారితీసిందని ఆ దుర్మార్గపు పాలన ఓంకార్ చేత తుపాకీ పట్టించిందన్నారు. ఐనాకూడా 1946 నుండి 1951 వరకు విరామం ఎరుగక జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధం చేత పట్టి దొరలపై భూస్వాములపై నిజాం రజాకారులపై తిరగబడి పోరాడినందుకుగాను నాటి నిజాం ప్రభుత్వము కామ్రేడ్ ఓంకార్ తలకు వెలకట్టిందని,కామ్రేడ్ ఓంకార్ ఆదర్శవంతమైన జీవితాన్ని,పోరాటా స్మృతులను స్మరిస్తూ 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు సంవత్సర కాలము పాటు కార్యక్రమాలను వివిధ రూపాలలో ఎంసిపిఐయు పార్టీ నిర్వహిస్తుందన్నారు.కార్యక్రమంలో భాగంగా 2026 మార్చి 17న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో చట్టసభలో ఓంకారి పాత్ర అనే అంశంపై రాష్ట్రస్థాయి సభను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సభ జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాతంత్ర వాదులు,వివిధ రాజకీయ వర్గాలు,కవులు,కళాకారులు,మహిళలు, యువజనులు విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య,) ఎంసిపిఐ(యూ)మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి,ఆరెపల్లి రమేష్,తొగరి రాహుల్,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు కంపెల్లి రాధా, సబ్బని రాజశేఖర్,ఖమ్మం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన ప్రజలు....

**ఆలేరు మార్చి 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులోగల బహదూర్ పేటలో పెద్దమనిషిగా చలామణి అవుతూ, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్, ప్రముఖ పాత్రికేయులు జంపాల దశరథ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నాడు ఆలేరు పోలీస్ స్టేషన్లో సిఐ యాలాద్రికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేసిన దశరథ తన పార్టీ అభ్యర్థి ఓటమిని జీర్ణించుకోలేక ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్నారని చెప్పారు. దశరథ పై ఇప్పటికే రౌడీషీటర్ కేసు నమోదు అయిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తను చెప్పిన విధంగా నడుచుకొని వారిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారని ఆరోపించారు. దశరథ చేస్తున్న విషయాలపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలు ఐక్యమత్యంగా ఉండేందుకు కృషి చేయాలని కోరారు. స్పందించిన సీఐ విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు....

అఖండ భూమి



# అభివృద్ధికి 99 రోజుల కార్యాచరణ దిశానిర్దేశం

**పట్టణాలు -- గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**

**అనంత మారుతి గార్డెన్స్‌లో ప్రజా ప్రతినిధులకు శిక్షణ**







**మహబూబ్‌నగర్, మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం కీలకమని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్) పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ కార్యక్రమం మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అనంత మారుతి గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేయడం అత్యంత అవసరమని తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో అండర్ డ్రైనేజీ వ్యవస్థలు, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబెదుల్లాహ కొత్వాల్, మేయర్ గుమల మమత శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా లాభాలు చేకూరే విధంగా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ 99 రోజుల కార్యాచరణ భవిష్యత్ ఐదేళ్ల పాలనకు దిశానిర్దేశం చేస్తుందని అభిప్రాయపడ్డారు.



కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి అదనపు నిధులు ఇవ్వాలి

**మంత్రిని కలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మరిన్ని 8 కోట్ల మంజూరుకు వినతి**



**షాద్‌నగర్, మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలో ఉన్న ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి అదనపు నిధులు మంజూరు చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను కోరారు. గురువారం రాజధానిలోని మంత్రి కార్యాలయంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం హెచ్.ఎం.డి.ఏ ద్వారా సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో దర్గా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటే అదనంగా మరో 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. జహంగీర్ పీర్ దర్గా తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిగా భక్తులు దర్శనానికి వచ్చే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే ఉర్సు మహోత్సవాల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో దర్గా పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల రాకపోకలకు అనుకూలంగా రహదారులు, పార్కింగ్ స్థలాలు, తాగునీటి సదుపాయం, విశ్రాంతి గదులు, పారిశుధ్య సదుపాయాలు, విద్యుత్ వెలుగులు వంటి వసతులను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. దర్గా అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇటీవల తాను కూడా జహంగీర్ పీర్ దర్గాను సందర్శించినట్లు తెలిపారు. దర్గా రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా ఉన్నందున దాని అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. అవసరమైన నిధుల మంజూరుపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు. దర్గా అభివృద్ధి పట్ల మంత్రి చూపుతున్న చొరవకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. జహంగీర్ పీర్ దర్గాను రాష్ట్ర స్థాయిలో మరింత అభివృద్ధి చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజీ మార్గమే రాజమార్గం ఈ నెల 28న భారీ లోక్ అదాలత్

**వేల కేసులకు పరిష్కారం దిశగా జిల్లా న్యాయ సేవా సంస్థ చర్యలు**

**ప్రజలు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



**మహబూబ్‌నగర్, మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను వేగంగా పరిష్కరించేందుకు ఈ నెల 28న మహబూబ్‌నగర్‌లో భారీ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సులభంగా, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహారం కేసులు, బ్యాంకు రుణాలకు సంబంధించిన వివాదాలు, కార్మిక సమస్యలు, విద్యుత్ బిల్లులు, టెలిఫోన్ బిల్లులు, నీటి బిల్లులు, భూమి వివాదాలు వంటి అనేక కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించే అవకాశం ఉందని వెల్లడించారు. కోర్టుల్లో సంవత్సరాలుగా కొనసాగుతున్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో ఇరుపక్షాలు పరస్పర అవగాహనతో రాజీకి వస్తే అదే రోజు తీర్పు ఇవ్వబడుతుందని అధికారులు వివరించారు. దీని వల్ల కేసులు సంవత్సరాల పాటు కోర్టుల్లో తిరుగుతూ ఉండే పరిస్థితి లేకుండా వెంటనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం మొత్తం ఎనిమిది బెంచ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 1334 కేసులను లోక్ అదాలత్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ సముదాయంలోనే 32 బెంచ్‌ల ద్వారా కేసుల పరిష్కారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులకు కోర్టు ఫీజులు కూడా తిరిగి చెల్లించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అందువల్ల పెండింగ్‌లో ఉన్న కేసుల పక్షాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాజీ మార్గంలో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ఈ నెల 28న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడనుంది. ప్రజలు, న్యాయవాదులు, సంబంధిత శాఖల అధికారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవా సంస్థ విజ్ఞప్తి చేసింది.

## వేసవికి ముందే విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**జడ్చర్ల విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమీక్ష**



**జడ్చర్ల, మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో గురువారం విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్చర్ల విద్యుత్ శాఖకు చెందిన విభాగాధికారులు, సహాయ ఇంజినీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి కాలంలో సాధారణంగా తలెత్తే తక్కువ వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, తరచూ జరిగే విద్యుత్ అంతరాయాలపై ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపడితే ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. పాడైన విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందిస్తూ సేవాభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ సేవలు మరింత మెరుగుపడేలా నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా. జి. రామోహన్‌కు జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ బాధ్యతలు



**మహబూబ్‌నగర్, మార్చి 12. అఖండ భూమి న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో డా. జి. రామోహన్‌ను జిల్లా డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఈ నియామక పత్రాన్ని డా. రామోహన్‌కు అందజేసి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ ఆదేశాల మేరకు డా. జి. రామోహన్‌ను జిల్లా డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. వైద్య రంగంలో సేవా భావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. జిల్లాలో పార్టీ కార్యక్రమాలకు వైద్య వర్గాల సహకారం మరింత పెరగాలని, ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా డా. జి. రామోహన్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే వైద్య రంగంలో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. ముఖ్యంగా పేదలకు ఆరోగ్య సేవలు అందేలా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కోత్వాల్, డీసీసీ ఉపాధ్యక్షుడు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జహీర్ అక్తర్, డా. రజినీకాంత్, డా. రాఘవేంద్ర కుమార్, డా. విజయకాంత్, డా. రఘు రెడ్డి, డా. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు డా. రామోహన్‌కు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన సేవలు పార్టీకి, సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ సర్పంచుల గ్రామాలకే ఉపాధి హామీ నిధులా..?

**వివక్షను ఆపాలని జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**మహబూబ్‌నగర్, మార్చి 12 (అఖండ భూమి న్యూస్ ):** పరిగి నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి గండీడు మండలంలో గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ పక్షపాతం జరుగుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాలకు మాత్రమే ఉపాధి హామీ పథకం నిధులు కేటాయిస్తూ మిగిలిన గ్రామాలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఈ వివక్షను వెంటనే ఆపి అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ మాట్లాడుతూ... 2025--26 సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి గండీడు మండల పరిధిలో మొత్తం 49 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ కేవలం 23 గ్రామపంచాయతీలకే సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన 26 గ్రామపంచాయతీలను పూర్తిగా పక్కనపెట్టడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమానంగా నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తూ కొన్ని గ్రామాలకు మాత్రమే నిధులు కేటాయించడం సరైంది కాదని విమర్శించారు. గ్రామాల్లో రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రతి గ్రామానికి సమానంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాలకు మాత్రమే సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మిగతా గ్రామాలను పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని పెంట్యా నాయక్ మండిపడ్డారు. ఉమ్మడి గండీడు మండలంలోని మిగిలిన గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఏ తప్పు చేశారని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకొని మిగిలిన గ్రామపంచాయతీలకు కూడా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. గ్రామాల అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్ష ఉండకూడదని, ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని పేర్కొన్నారు. జిల్లా పరిపాలన ఈ అంశాన్ని గంభీరంగా పరిగణనలోకి తీసుకొని తక్షణ చర్యలు చేపట్టకపోతే త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అన్ని గ్రామాలకు సమానంగా అభివృద్ధి నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరోసారి కోరారు.

## సెల్ రీఛార్జులతో మోసం చేస్తున్నా సంస్థలంటు సబ్ డివిజన్ ఇంజనీర్ కు వినతి



**బెల్లంపల్లి మార్చి 12(అఖండ భూమి న్యూస్ ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజన్ ఇంజనీర్ కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ ఐ నాయకుడు కొలిపాక శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన భారత దేశంలో టెలికాం సంస్థలైన బిఎస్ఎన్ఎల్ , ఎయిర్ టెల్,జియో సంస్థలు 28 రోజుల కు రిచార్జీల ద్వారా దాదాపు 349 రూపాయలు వసూలు చేటున్నారు. దీనిపై మన ప్రభుత్వ రంగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ 28రోజుల రిచార్జీల ధర 200 రూపాయలు లోపున ఉండడంపై ప్రభుత్వ రంగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ ప్రఖ్యాతికి దేశంలో ఉన్న ప్రజలు బిఎస్ఎన్ఎల్ సేవలు పొందడానికి బెల్లంపల్లిలో సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బిసి నాయకులు కొలి పాక శ్రీనివాస్ మంగళవారం రోజు బెల్లంపల్లి లోని బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజన్ ఇంజనీర్ మేడం సునీత కు బెల్లంపల్లిలో బిఎస్ఎన్ఎల్ అవుట్ లెట్ సర్వీసెస్ అందుబాటులోకి తీసుక రావాలని దీనికీ మొబైల్ రి చార్జీల సేవలకి మొబైల్ వ్యాన్ సర్వీసెస్ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థ అభివృద్ధికై బిఎస్ఎన్ఎల్ సిఎండి కి (ఎక్స్)ద్వారా విజ్ఞప్తి చేశారు...

## 15 వేల రూపాయల విలువైన ఉక్కా స్వాధీనం

**ముగ్గురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు....**



**సూర్యాపేట మార్చి 12. (అఖండభూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమంగా ఉక్కా అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యాలను హానికలిగించే ఇలాంటి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసు అధికారి కె నరసింహ నిర్వాహకులను హెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు సూర్యాపేట పట్టణ పోలీసులు ప్రధాన వీధిలోని కొన్ని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆర్ వి ఫ్యాషన్స్, ఎక్స్ట్రీమ్ ఫ్యాషన్స్ అనే వస్త్ర దుకాణాల్లో అక్రమంగా ఉక్కా అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించారు. తనిఖీలలో భాగంగా సుమారు రూ.15 వేల విలువైన ఉక్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా పోలీసు అధికారి కె నరసింహ తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను హరించే ఇలాంటి వ్యాపారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఉక్కా సేవించడం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలు పడతాయని అన్నారు, ముఖ్యంగా యువత ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎక్కడైనా ఇలాంటి అక్రమ అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు..

## గ్రామంలోని చెరువులను గోదావరి జనాలతో నింపాలి.

**ప్రభుత్వ విప్ ను కోరిన సర్పంచ్ మమత....**



**ఆలేరు మార్చి 12.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలోని మీది చెరువు, కామన్ చెరువులను బొమ్మకు రిజర్వాయర్ నుండి (గోదావరి నది జలాలు) నింపాలని కోరుతూ గురువారం నాడు రాఘవపురం సర్పంచ్ పరిధి మమత సంతోష్ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛమైన త్రాగునీరులు అందించేందుకు, బిసి, ఎస్సీ కమ్యూనిటీ భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. రాఘవాపురం గ్రామం నుండి జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని పెద్దరామచర్ల గ్రామం, దక్షిణ కాశీ నుండి కాశీనగర్ వరకు రహదారులను ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దేల నరేష్, వార్డు సభ్యులు ఎర్ర దేవేంద్ర, కందుల సత్యనారాయణ, తుంగ సుస్మిత, జవ్వాజి ప్రదీప్, మాజీ వార్డు సభ్యులు బండ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు....

## మేకలను అపహరించిన దొంగలు



**మోత్కూర్ మార్చి 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపలో గురువారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన దొండ లింగమల్లు యాదవ్ కు చెందిన 5 మేకలను అపహరించారు. రోజువారీగా తన మేకల పాకకు వెలుచుడగా మేకలు కనిపించకపోవడంతో బాధితుడు లింగమల్లు యాదవ్ మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లింగమలు మాట్లాడుతూ ఐదు మేకల ను అపహరించడంతో 50వేల నష్టం జరిగినప్పుడు తెలిపారు. సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

## పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బండ్రు



**ఆలేరు మార్చి 12.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు మల్ రెడ్డి పితృమూర్తి చెన్నారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ గురువారం నాడు చెన్నారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి, భౌతిక దీపంపై పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన భీమ్ భరత్**



**చేవెళ్ల, మార్చి 12 (అఖండ భూమి న్యూస్):** నవాబ్‌పేట్ మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, ఆ గ్రామాలకు మళ్లీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. నవాబ్‌పేట్ మండలంలోని గంగ్యాడ, పూలపల్లి, నారేగూడ, సిద్ధులూర్ గ్రామాలకు ప్రస్తుతం బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చదువుల కోసం, రైతులు వ్యవసాయ పనుల కోసం, ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో వికారాబాద్ నుండి సిద్ధులూర్ వరకు గంగ్యాడ మార్గంగా నడిచే బస్సు సేవలను తిరిగి ప్రారంభించాలని కోరారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల సర్పంచ్‌లు భీమ్ భరత్ దృష్టికి తీసుకురావడంతో, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన వెంటనే స్పందించి మంత్రిని కలిసి సమస్యను వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం అత్యంత అవసరమని, విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు మరియు రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం పట్టణాలకు చేరుకునేందుకు బస్సు సేవలు కీలకమని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకుడు భానూరి ఉపేందర్ రెడ్డి, పూలపల్లి గ్రామ నాయకులు ఏలిమేల మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య బుచ్చయ్య, నారేగూడ గ్రామ నాయకులు దశరత్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నారేగూడ సర్పంచ్ దశరథ్, గంగ్యాడ సర్పంచ్ మల్లేష్, పూలపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559